RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :245 సోమవారం , డిసెంబర్ 29, 2025, పేజీలు -20 వెల :5/-



## నేటినుంచి అసెంబ్లీ సమావేశాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. అసెంబ్లీ సమావేశాలపై స్పీకర్, మండలి ఛైర్మన్ సమీక్ష నిర్వహించారు. రేపు శాసనసభకు ప్రతిపక్ష నేత కేసీఆర్ రానున్నారు. దీంతో అసెంబ్లీ వింటర్ సెషన్ వాడీవేడిగా సాగనున్నాయి. నీటి లెక్కలపై అధికార, ప్రతిపక్షం కసరత్తు చేస్తోంది. అధికార పక్షం ఎజెండాను బట్టి బీఆర్ఎస్ యాక్షన్ ప్లాన్ ఉండనుంది.




## రాష్ట్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ పుట్టిందని పేర్కొన్నారు. బ్రిటిష్ వారి పాలనలో మగ్గిపోతున్న తరుణంలో దేశం కోసం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పుట్టిందని వివరించారు.

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దేశ్యవాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఘనంగా జరుగుతున్నాయి. అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు సైతం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుతోంది. ఆదివారం మధిరలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు విక్రమార్క జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యం బతికి ఉందంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ పుట్టిందని పేర్కొన్నారు. బ్రిటిష్ వారి పాలనలో మగ్గిపోతున్న తరుణంలో దేశం కోసం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పుట్టిందని వివరించారు. నిజాం పోరాట కాలంలో మధిరలో కీర్తిశేషులు జమలాపురం కేశవరావు పార్టీ జెండా ఎగరవేసిన చరిత్ర ఉందన్నారు. -మిగతా2లో



## హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నగరంలోని సోమాజిగూడలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సోమాజీగూడలోని ఆల్పైన్ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అపార్ట్‌మెంట్‌లోని 5వ ఫ్లోర్‌లో మంటలు చెలరేగాయి. దట్టమైన పొగ కమ్మేయడంతో పాటు.. భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. -మిగతా2లో

## సిగాచి సీఈఓ అమిత్ రాజ్ అరెస్ట్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రియాక్టర్ పేలి 54 మంది మృతి చెందిన సిగాచి పరిశ్రమ సీఈవో అమిత్ రాజ్ సిన్హాను పటాన్ చెరు పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను కోర్టులో హాజరుపరిచారు. ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. 2025 జూన్ 30వ తేదీన పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 54 మంది కార్మికులు మరణించారు. అంతా సజీవ దహనమయ్యారు. వారిలో కొంత మంది ఆచూకీ నేటికి లభ్యం -మిగతా2లో

## హాస్టల్‌లో అగంతకుడు..!

### ఆ రాత్రి ఏం జరిగింది ?

### 100 కు ఫోన్ చేసిన స్పందన కరువు..?

తెలంగాణ పత్రిక ప్రతినిధి: విద్యార్థినిలకు రక్షణగా ఉండాల్సిన హాస్టల్ గదులు భయానక కేంద్రాలుగా మారుతున్నాయి. విద్యాబుద్ధులు, క్రమశిక్షణ నేర్చుకుని ఉన్నత శిఖరాలకు చేరాల్సిన చోట అగంతకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. జిల్లా కేంద్రంలోని ఓ బాలికల హాస్టల్‌లో -మిగతా2లో

## ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి
# శుభవార్త చెప్పిన మంత్రి..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సామాన్యుడికి నిజమైన భద్రత దొరుకుతోందని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడ్డ పేదలకు ఇప్పుడు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా సొంతింటి కల



కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గూడు లేని పేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి మంత్రి కొన్ని ముఖ్యమైన -మిగతా2లో

## మోదీ, అమిత్ షా రాజ్యాంగానికి
# వ్యతిరేకంగా పనిచేస్తున్నారు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వారిద్దరూ పదవి కాపాడుకోవడానికి ఎంతవరకైనా పోతారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ గాంధీభవన్‌లో డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్ పాల్గొని



మాట్లాడారు. ఉపాధి హామీలో రాష్ట్ర వాటా, కేంద్ర వాటా తీసివేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. బీజేపీ పెత్తందారు పార్టీ అని ఆక్షేపించారు. పేదలను దోచి ఆదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్. -మిగతా2లో

## అసెంబ్లీకి కేసీఆర్.. చర్చలో పాల్గొంటారా?
# వెంటనే వెళ్లిపోతారా?

సోమవారం నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష కేసీఆర్ హాజరవనున్నారా? సభలో కృష్ణా జలాలపై జరిగే చర్చలో ఆయన పాల్గొంటారా? అంటే అవుననే చెబుతున్నారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తారు.. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగడతారు అని గులాబీ నేతలు చెబుతున్నారు. వాళ్లు చెప్పడమే కాదు.. కేసీఆర్ సైతం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు ఎర్రవల్లిలోని తన



వ్యవసాయ క్షేత్రం నుంచి హైదరాబాద్‌కు పయనమయ్యారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు కేసీఆర్ హాజరవనున్నారు. -2లో

# అమన్ ప్రీత్ సింగ్ కోసం గాలింపు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** డ్రగ్స్ కేసులో అమన్ ప్రీత్ సింగ్ కోసం గాలింపు చర్యలను ఈగల్ టీం ముమ్మరం చేసింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో అతడి కోసం గాలిస్తోంది. నెలలో ఆరు సార్లు అతడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఈగల్ టీం తాజాగా గుర్తించింది. డ్రగ్ పెడ్లర్ నితీన్



సింఘానియాతో డ్రగ్స్ కోసం కోడ్ లాంగ్వేజ్‌లో అమన్ సింగ్ చాట్ చేసినట్లు ఈగల్ టీం అధికారులు నిర్ధారించారు. నార్సింగ్ డ్రగ్స్ కేసులో ఆమన్ సింగ్ నిందితుడిగా ఉన్నారు. అతడు రెండో సారి డ్రగ్స్‌తో పట్టుబడడంతో -మిగతా2లో

## జపాన్‌లో భారీ హిమపాతం..

**50 వాహనాల ఢీ ..**
**17 వాహనాలకు వ్యాపించిన మంటలు..**
**ఒకరు మృతి,26 మందికి గాయాలు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జపాన్‌లోని గున్మా ప్రిఫెక్చర్‌లోని మినాకామి పట్టణం సమీపంలో కన్-ఎత్సు ఎక్స్‌ప్రెస్‌వేపై శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం



చోటుచేసుకుంది. భారీ హిమపాతం, రోడ్డుపై గడ్డకట్టిన మంచు కారణంగా 50కి పైగా వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఒకరు -మిగతా2లో

### శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లీ బాంబు బెదిరింపులు..
# ఆ ఫ్లైట్‌పై లేజర్ లైట్.!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శంషాబాద్ విమానాశ్రయంలో ఆదివారం ఉదయం బాంబు బెదిరింపులు తీవ్ర కలకలం రేపాయి. కొచ్చి, జెడ్డా నుంచి వస్తున్న ఇండిగో విమానాల్లో ఆర్డీఎక్స్ బాంబు అమర్చినట్టు గుర్తుతెలియని అగంతకుడి నుంచి మెయిల్ వచ్చింది. దీంతో సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. విమానాశ్రయం అంతా ముమ్మర తనిఖీలు చేపట్టారు. -మిగతా2లో




## జీహెచ్ఎంసీ పునర్విభజన.. కమిషనరేట్లలోనూ మార్పులు!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జీహెచ్ఎంసీ పునర్విభజన నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్లలోనూ మార్పులు జరిగే సూచనలు ఉన్నాయి. మూడు కమిషనరేట్లను 12 జోన్లుగా విభజించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్లో 6, సైబరాబాద్లో 3, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 3 జోన్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. హైదరాబాద్ కమిషనరేట్లో శంషాబాద్, రాజేంద్రనగర్ జోన్లు కలిసే అవకాశముంది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సైతం దాని పరిధిలోకే తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం..

**-మొదటి పేజీ తరువాయి:** దట్టమైన పొగ కమ్మేయడంతో పాటు.. భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. మంటలను అదుపు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## సిగాచి సీఈఓ అమిత్ రాజ్ అరెస్ట్

**-మొదటి పేజీ తరువాయి:** వారిలో కొంత మంది ఆచూకీ నేటికి లభ్యం కాలేదు. ఇక ఈ ప్రమాదంలో గాయపడిన వారు.. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. ఈ ప్రమాద సమయంలో సిగాచి పరిశ్రమలో 143 మంది కార్మికులు ఉన్నారు. వారిలో 61 మంది ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో మృతదేహాలు గుర్తిపట్టలేనంతగా కాలిపోయాయి. ఈ నేపథ్యంలో ఆయా మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత మృతదేహాలను వారి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అయితే ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన జరిగి దాదాపుగా కొన్ని నెలలు కావస్తున్నా.. నేటికి సిగాచి పరిశ్రమ సీఈవో అమిత్ రాజ్ సిన్హాను అరెస్ట్ చేయకపోవడంతో ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి శుభవార్త చెప్పిన మంత్రి..

**-మొదటి పేజీ తరువాయి:** ముఖ్యంగా సొంతింటి కల కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గూడు లేని పేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి మంత్రి కొన్ని ముఖ్యమైన విషయాలను వెల్లడించారు. ఇప్పటికే మొదటి విడత కింద అర్హులకు ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగంగా జరుగుతోంది. కాగా.. రాబోయే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం కేటాయించబోతోందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ పేదల ఆత్మగౌరవం కోసం నిర్మించే ఇళ్ల విషయంలో వెనకడుగు వేయబోమని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇల్లు చేరేలా యంత్రాంగం పనిచేస్తోందన్నారు.

## మోదీ, అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు

**-మొదటి పేజీ తరువాయి:** బీద వాడి గోడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పట్టడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే పేద వాడి పార్టీ అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో మనం ఉండటం మన అదృష్టమని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి విజన్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి తపన పడుతున్నారని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ ఆకాంక్ష మేరకు రేవంత్‌రెడ్డి కులగణన సర్వే చేశారని గుర్తుచేశారు. ప్రధాని మోదీ జనగణన చేస్తామన్నారంటే ఆ ఘనత రేవంత్‌రెడ్డిదేనని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో బీజేపీ విధానాలను ఎండగడుతూ రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి అందరం కష్టపడి పని చేద్దామని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

## జపాన్‌లో భారీ హిమపాతం..

**-మొదటి పేజీ తరువాయి:** ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, మరో 26 మంది గాయపడ్డారు. ప్రమాదం తర్వాత భారీ అగ్నిప్రమాదం సంభవించి, అనేక వాహనాలు కాలి బూడిదయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం రాత్రి 7:30 గంటల సమయంలో భారీగా కురుస్తున్న మంచు కారణంగా తొలుత రెండు ట్రక్కులు ఢీకొన్నాయి. రోడ్డుపై ఐస్ గడ్డకట్టి ఉండటంతో, వాటి వెనుక వస్తున్న వాహనాలు బ్రేకులు వేయలేక ఒకదాని వెనుక ఒకటి ఢీకొంటూ వెళ్లాయి. క్షణాల్లోనే 50కి పైగా వాహనాలు ప్రమాదంలో చిక్కుకున్నాయి. ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే కొన్ని వాహనాల్లో మంటలు చెలరేగి, సుమారు 17 వాహనాలకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సుమారు ఏడున్నర గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో టోక్యోకు చెందిన 77 ఏండ్ల మహిళ మరణించినట్టు పోలీసులు ధ్రువీకరించారు. గాయపడిన 26 మందిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లీ బాంబు బెదిరింపులు.. ఆ ఫ్లైట్‌పై లేజర్ లైట్.!

**-మొదటి పేజీ తరువాయి:** మరోవైపు కోల్‌కతా- శంషాబాద్ ఇండిగో ఫ్లైట్‌పై లేజర్ లైట్ పడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఇండిగో విమానాన్ని లేజర్ లైట్లు తాకాయని అక్కడి అధికారులు వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ఇటీవల వరుస బాంబు బెదిరింపు మెయిల్స్, ఫోన్ కాల్స్ వస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో విమానయాన సిబ్బంది అప్రమత్తమై.. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఈ తరహా బెదిరింపు కాల్స్, మెయిల్స్‌పై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఈ ఏడాదిలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ఇప్పటివరకు 30కి పైగా బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి.

## రాష్ట్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-మొదటి పేజీ తరువాయి:** మధిర మున్సిపాలిటీలో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఆవరణలో రూ. 3 కోట్లతో నిర్మించనున్న నూతన కార్యాలయ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. గాంధీ భవన్‌లో.. గాంధీ భవన్‌లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. జెండా ఆవిష్కరించారు. అనంతరం గాంధీ భవన్‌లో గాంధీ, నెహ్రూ, పటేల్ విగ్రహాలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ప్లానింగ్ కమిషన్ వైఎస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ సేవా దళ్ 102 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్లోగన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ నుంచి సెక్రటేరియట్ నెహ్రూ విగ్రహం వరకు సేవా దళ్ కార్యకర్తలు భారీగా ర్యాలీ నిర్వహించనున్నారు. జాతీయోద్యమంలో స్వాతంత్ర్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించి.. దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ ముందుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో మంత్రులు వివేక్ వెంకట్ స్వామి, అజారుద్దీన్‌తో కలిసి పొన్నం ప్రభాకర్ మీడియాలో మాట్లాడుతూ.. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, యూపీఏ ప్రభుత్వాలు చేసిన సంస్కరణల వల్లే భారత్ ముందుందన్నారు. 2004లో సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక మంది మేధావులతో సంప్రదించి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ పెంచడానికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని వివరించారు. ప్రజలు తిండి లేకుండా పస్తులు ఉండే పరిస్థితి ఉండకూడదనే ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. దీని ద్వారా పని లేని రోజుల నుండి పని కల్పించడం ద్వారా ఆర్థిక వ్యవస్థ రూపు మారిందని చెప్పారు. 2014 ఎన్నికల ఎజెండాలో బీజేపీ గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే కాకుండా పట్టణ ప్రాంతాలకు విస్తరిస్తామని చెప్పామని చెప్పారు. దానిని విస్తరించకుండా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తుందంటూ కేంద్ర ప్రభుత్వంపై పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఈ చట్టంలో రాష్ట్రాలపై భారం మోపేలా 60:40 శాతం నిధులు కేటాయించేలా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్రాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి జీరాంజీ పేరు పెట్టారన్నారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల పేర్లు చరిత్రలో లేకుండా చేయాలని చేస్తుందంటూ మోదీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. అందుకు నిరసనగా ప్రతి గ్రామంలో గాంధీ ఫోటోలతో ప్రతి ఒక్కరు నిరసనలు తెలపాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## హాస్టల్‌లో అగంతకుడు

**-మొదటి పేజీ తరువాయి:** విద్యార్థినిలకు రక్షణగా ఉండాల్సిన హాస్టల్ గదులు భయానక కేంద్రాలుగా మారుతున్నాయి. విద్యాబుద్ధులు, క్రమశిక్షణ నేర్చుకుని ఉన్నత శిఖరాలకు చేరాల్సిన చోట అగంతకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. జిల్లా కేంద్రంలోని ఓ బాలికల హాస్టల్‌లో జరిగిన ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**ఆ రాత్రి ఏం జరిగింది..?**

జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఓ బాలికల హాస్టల్ లోకి గత కొన్ని రోజుల క్రితం రాత్రి సమయంలో ఒక అగంతకుడు దొంగచాటుగా హాస్టల్ ఆవరణలోకి ప్రవేశించాడు. అతను నేరుగా ఒక గదిలోకి వెళ్లడం గమనించిన విద్యార్థినిలు బయ భ్రాంతులకు గురై బిక్కు బిక్కుమంటున్నారు. అసలు ఆ అగంతకుడు ఎవరు? లోపలికి ఎందుకు ఎలా రాగలిగాడు? అనే ప్రశ్నలు ఇప్పుడు హాస్టల్ విద్యార్థినిలను వేధిస్తున్నాయి.

100 కు ఫోన్ చేసినా స్పందన కరువుఢ?

ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటారని నమ్మి విద్యార్థినిలు డయల్ 100 కు సమాచారం ఇచ్చారు. కానీ, రక్షణ కల్పించాల్సిన పోలీసుల తీరు విస్మయానికి గురిచేసింది. హాస్టల్ వద్దకు వచ్చిన ఇద్దరు పోలీసులు, కనీసం లోపలికి వెళ్లి విచారణ చేయకుండానే బయట నుండే వెనుదిరగడం వెనుక ఉన్న మర్మమేంటని బాధితులు ప్రశ్నిస్తున్నారు!

**రంగంలోకి దిగిన 'ఆ ఇద్దరు ఎవరు..?**

అగంతకుడిని కాపాడేందుకు ఓ ఇద్దరూ గుర్తు తెలియని వ్యక్తులు రంగంలోకి దిగారు. అక్కడికి వచ్చిన పోలీసులకు ముడుపులు చెల్లించి, తప్పుదోవ పట్టించి వెనక్కి పంపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాత అగంతకుడిని తమ వెంట కారులో ఎక్కించుకొని తీసుకెళ్లినట్లు సమాచారం..

సీసీ కెమెరాలలో రికార్డు అయ్యిందా ?

ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంఢ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు దొంగలను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయి. అలాంటిది బాలికల హాస్టల్ లో ఉన్న సీసీ కెమెరాల పని తీరు ఏవిధంగా ఉంది ఆరోజు జరిగిన సంఘటన అందులో అస్సలు రికార్డ్ అయిందా ? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

చూసిన విద్యార్థినీలపై వార్డెన్ దాష్టీకంఢ విద్యార్థినిల పై ఆ వార్డెన్ దాష్టీకం ప్రదర్శించింది. అగంతకుడి రాకను గమనించి,గదిలోకి వెళ్లడం చూసి పోలీసులకు సమాచారం అందించిన విద్యార్థినిలను టార్గెట్ చేసిన వార్డెన్ "ఈ విషయం బయటకు చెబితే మీ పని అంతే" అంటూ కొడుతూ, చిత్రహింసలకు గురిచేస్తూ భయభ్రాంతులకు గురిచేసినట్లు సమాచారం..? వార్డెన్ ప్రవర్తన చూస్తుంటే ఆ అగంతకుడికి ఆమె సహకారం ఉందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి..? చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు ? జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉండి నిత్యం జనసంచారం ఉండే ఆ హాస్టల్ లో ఇంత తతంగం జరుగుతున్న క్రమం లో పోలీసులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. భయాందోళనలో లో హాస్టల్ విద్యార్థినిలు.. ఆ హాస్టల్ లో అగంతకుడి అడ్డగోలు పనులకు అడ్డగా మారడంతో విద్యార్థినిలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. ఏది ఏమైనా ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి పూర్తి విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## అసెంబ్లీకి కేసీఆర్.. చర్చలో పాల్గొంటారా? వెంటనే వెళ్లిపోతారా?

**-మొదటి పేజీ తరువాయి:** ఈ నేపథ్యంలోనే ఆదివారం నాడు కేసీఆర్ ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. సోమవారం ఉదయం నందినగర్‌లోని తన నివాసం నుంచి అసెంబ్లీకి వెళతారు కేసీఆర్. మొదటి రోజు అసెంబ్లీ సమావేశానికి హాజరవుతారని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. కాగా, కేసీఆర్ ఇప్పటి వరకు రెండుసార్లు మాత్రమే అసెంబ్లీ సమావేశాలకు వచ్చారు. మొదటిసారి గవర్నర్ ప్రసంగానికి, రెండోసారి బడ్జెట్ ప్రసంగం సమయంలో మాత్రమే అసెంబ్లీకి వచ్చారు కేసీఆర్. ఉంటారా? వెంటనే వెళ్తారా? కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు సైతం డిమాండ్ చేస్తున్నారు. ప్రజల డబ్బును జీతంగా తీసుకుంటున్న కేసీఆర్.. ప్రజా సమస్యలను చర్చించేందుకు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదంటూ అనేక సందర్భాల్లో ప్రశ్నిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నారనే అంశంపై హాట్ డిస్కషన్‌గా మారింది. కేసీఆర్ అసెంబ్లీ వచ్చినా.. చర్చలో పాల్గొంటారా? లేక సంతకం పెట్టి వెళ్లిపోతారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమావేశాలో కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై, ప్రాజెక్టుల అంశంపై చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు సైతం ఇదే అంశంపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం నాడు అసెంబ్లీలో సీన్ వేరే లెవల్‌లో ఉండనుందని అందరూ అంచనా వేస్తున్నారు. నిజంగానే కేసీఆర్ ఈ డిబేట్‌లో పాల్గొంటే.. అసెంబ్లీ హాట్ హాట్ కామెంట్స్‌లో దుమ్ములేసిపోవడం ఖాయం అంటున్నారు పొలిటికల్ అనలిస్ట్‌లు. ఒకవేళ కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సంతకం పెట్టి వెళ్లిపోతే.. కాంగ్రెస్ పార్టీకి మరో ఆయుధం చిక్కినట్లవుతుందని చెబుతున్నారు. మరి కేసీఆర్ సభకు వచ్చి.. చర్చలో పాల్గొంటారా? లేక ఎప్పటిలాగే సంతకం పెట్టి అటునుంచి అటే వెళ్లిపోతారా? అనేది ఆసక్తికరంగా మారింది.

## అమన్ ప్రీత్ సింగ్ కోసం గాలింపు

**-మొదటి పేజీ తరువాయి:** అతడిపై పెడ్లర్‌గా పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడైన అమన్ ప్రీత్ సింగ్ కోసం నార్సింగ్, ఈగల్ టీంలోని సభ్యులు బృందాలుగా ఏర్పడి.. గాలింపు చర్యలు చేపట్టారు. డిసెంబర్ 19వ తేదీన మలక్‌పేట్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారి నితీన్ సింఘానియాతోపాటు మరో వ్యక్తి డ్రగ్స్ విక్రయిస్తుండగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో వారి వద్ద నుంచి 49 గ్రాముల కొకైన్‌తోపాటు 11 గ్రాముల వీణహీూ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్ ఫోన్లు సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ సెల్ ఫోన్ల కాల్ డేటాను పరిశీలించారు. ఈ డేటాలో అమన్ ప్రీత్ సింగ్ పేరు సైతం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారం రోజుల్లో అతడు పలుమార్లు వీరు వద్ద నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు కనుగొన్నారు. గతంలో డ్రగ్స్ కేసులో నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పై కేసు నమోదు అయింది. ఈ కేసులో అతడికి బెయిల్ మంజూరైంది. అయినప్పటికీ అతడు పద్ధతి మార్చుకోకుండా.. డ్రగ్స్ కొనుగోలు చేయడంపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసులో అతడిని ఏ7 నిందితుడిగా పోలీసులు చేర్చారు. గత కొద్ది ఏళ్లుగా ఈ డ్రగ్స్ దందా కొనసాగుతున్నట్లు పోలీసుల గుర్తించారు. అంతేకాకుండా.. ఈ డ్రగ్స్ పెడ్లర్లకు అత్యధిక సార్లు అమన్ ప్రీత్ సింగ్ ఫోన్ చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. రూ.లక్షల కొద్దీ నగదు లావాదేవీలు జరిగినట్లు పోలీసులు కనుగొన్నారు. ఇక అమన్ ప్రీతి సింగ్ చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తి కూడా కావడంతో.. సదరు పరిశ్రమలో ఎవరి కోసమైనా ఈ డ్రగ్స్ అతడు కొనుగోలు చేశాడా? అనే కోణంలో ఈ కేసును ఈగల్ టీం దర్యాప్తు చేస్తోంది.

## భారతీయ జనతా పార్టీలో పలువురు చేరిక



**యాచారం డిసెంబర్ 28(తెలంగాణ పత్రిక):-**

యాచారం మండలం,చౌధర్పల్లి గ్రామంలో వివిధ పార్టీల నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్,చౌధర్పల్లి గ్రామ కాంటెస్టెంట్ సర్పంచ్ నడికుడి కృష్ణ,నాయిని పాండు రంగారెడ్డి,శ్రీనగరం రమేష్ ఆధ్వర్యంలో మల్కాజిరి పార్లమెంటరీ సభ్యులు ఈటల రాజేందర్ సమక్షంలో 50 మంది భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈమేరకు వారికి ఈటెల రాజేందర్ పార్టీ కండువాలతో ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ మండలంలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్,ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఆంబోజి జగదీశ్ యాదవ్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు కొండాపురం నాగరాజు,శ్రీనాథ్,చౌధర్పల్లి 8వ వార్డు సభ్యులు కావలి కిరణ్ కుమార్,లకు మల్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు 'కేంద్ర' సంజీవని: సర్పంచుల ఖాతాల్లోకి నేరుగా వేల కోట్లు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేని నిధులు.. రాజకీయ మాయాజాలం పై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక!

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 28:






భారతదేశానికి పట్టుగొమ్మలైన పల్లె సీమల అభివృద్ధిలో ఇప్పుడు సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గత రెండేళ్లుగా నిలిచిపోయిన నిధులను ఒక్కసారిగా విడుదల చేస్తూ, నేరుగా సర్పంచుల ఖాతాలకే జమ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. 15వ ఆర్థిక సంఘం మరియు ఉపాధి హామీ నిధుల రూపంలో గ్రామాలపై కాసుల వర్షం కురవనుంది. ఒక్కో ఓటరుపై రూ. 815: లెక్కలివే! కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఫార్ములా ప్రకారం, ప్రతి గ్రామంలోని ఒక్కో ఓటరును ఒక యూనిట్‌గా పరిగణించి ఏడాదికి రూ. 815 కేటాయిస్తున్నారు. చిన్న గ్రామాలు: 500 ఓటర్లు ఉన్న గ్రామానికి ఏడాదికి రూ. 4,07,500. మధ్యస్థ గ్రామాలు: 1000 మంది ఓటర్లు ఉంటే రూ. 8,15,000. పెద్ద పంచాయతీలు: 6000 జనాభా ఉన్న చోట మూడు సంవత్సరాల బకాయిలతో కలిపి దాదాపు రూ. 1.46 కోట్లు జమ కానున్నాయి. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో సర్పంచులు లేని కారణంగా నిలిచి పోయిన నిధులను, ఇప్పుడు ఎన్నికైన సర్పంచుల ఖాతాల్లోకి ఈ మార్చి 31లోపు ఒకేసారి జమ చేయాలని కేంద్రం నిర్ణయించింది. అభివృద్ధికి 'ఉపాధి' బాట: భవన నిర్మాణాలకు భారీ నిధులు కేవలం నగదు బదిలీతోనే సరిపెట్టకుండా, మౌలిక సదుపాయాల కోసం ఉపాధి హామీ పథకం కింద కేంద్రం భారీ ఆఫర్లను సర్పంచుల ముందు ఉంచింది. గ్రామాల్లో సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతున్న శాఖలకు ఇది వరం: పంచాయతీ సౌధాలు: రూ. 20 లక్షలతో సొంత గ్రామ పంచాయతీ భవనం. అంగన్‌వాడీ కేంద్రాలు: చిన్నారుల కోసం రూ. 10 లక్షలతో భవన నిర్మాణం. మహిళా శక్తి : స్వయం సహాయక సంఘాల మహిళల కోసం రూ. 10 లక్షలతో వివో బిల్డింగ్స్. రైతు గోదాములు : రైతులు తమ పంటను భద్రపరుచుకోవడానికి ప్రతి గ్రామానికి రూ. 15 లక్షలతో గోదాముల నిర్మాణం. నిధుల రాజకీయాలు: సర్పంచులు గమనించాల్సింది ఇదే! కేంద్రం నేరుగా పంపిస్తున్న ఈ నిధులపై ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ కాక మొదలైంది. కేంద్రం ఇస్తున్న ఈ వేల కోట్ల రూపాయలను తామే ఇప్పిస్తున్నామని, తమ వల్లే నిధులు మంజూరయ్యాయని కొంతమంది ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రచారం చేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిజం ఏమిటంటే: ఈ నిధుల్లో రాష్ట్ర ప్రభుత్వ వాటా 'సున్నా'. రాష్ట్ర ప్రభుత్వం కేవలం గ్రామంలో పనిచేసే మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చే రూ. 9,000 జీతానికి మాత్రమే పరిమితమైంది. మిగిలిన అభివృద్ధి నిధులన్నీ నేరుగా కేంద్రమే భరిస్తోంది. సర్పంచులు రాసే చెక్కులు నేరుగా క్లియర్ అవుతాయని, దీనికి ఎవరి సిఫార్సు అవసరం లేదని కేంద్ర వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. నిధులు ఉన్నాయి.. కానీ ఖర్చేది? తెలంగాణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కింద కేటాయించిన రూ. 1250 కోట్లలో, గడిచిన 10 నెలల్లో కేవలం రూ. 250 కోట్లు మాత్రమే వినియోగించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మిగిలిన రూ. 1000 కోట్లు నిరుపయోగంగా ఉన్నాయి. ఈ నిధులను ఎలా ఖర్చు చేయాలో తెలియని అయోమయంలో రాష్ట్ర యంత్రాంగం ఉండగా, సర్పంచులు చొరవ తీసుకుంటే గ్రామాలు బాగుపడతాయి.

**సర్పంచులకు కీలక సూచన:**

మీ గ్రామాభివృద్ధికి ఈ నిధులను పొందాలనుకుంటే: వెంటనే గ్రామసభ నిర్వహించి తీర్మానం చేయండి. అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సిద్ధం చేసి ఫీణా లేదా కలెక్టరేట్‌లో సమర్పించండి. ఎవరికో భయపడి లేదా రాజకీయ ప్రలోభాలకు లోనై ఈ నిధులను పక్కదారి పట్టనివ్వకండి. "ఇది ప్రజల సొమ్ము.. ప్రజల కోసమే ఖర్చు కావాలి." సర్పంచులకు దక్కిన ఈ మొదటి ఆదాయం గ్రామ రూపురేఖలను మార్చాలి. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని 'ఆదర్శ గ్రామాలు'గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఇప్పుడు సర్పంచులపైనే ఉంది.

# సమాజ సేవ మహోన్నతమైనది, సర్పంచ్ వేమూరి సత్యనారాయణ

మునగాల : డిసెంబర్ 28 (తెలంగాణ పత్రిక)



కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం ఆదివారం కూడా కొనసాగింది. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమలో శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు కెఆర్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి వై. గోపిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన విద్యార్థుల సమావేశానికి గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షత వహించగా గోపిరెడ్డి మాట్లాడుతూ.సమాజ సేవ ఉన్నతమైనదని, సేవ ద్వారా ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవచ్చునని, చదువుతూ పట్టణాల నుండి గ్రామాలకు విద్యార్థులు తరలివచ్చి జాతీయ సేవా పథకం ద్వారా శ్రమదానం,సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రత్యేక శిబిరంతో విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని, మానవీయ విలువలను,స్నేహ సంబంధాలను, విజ్ఞానాన్ని పెంచుకోవచ్చునని ఆయన అన్నారు. మరో అతిథి సూర్యాపేట జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ మాట్లాడుతూ.చేయి చేయి కలిపి గ్రామాలను పరిశుభ్రంగా చేస్తున్న విద్యార్థులకు అభినందనీయులు అన్నారు. గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అధికారిక విద్య, సాధారణ ఉపాధిలో లేని యువత ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు, మాజీ సబ్ ఇన్స్పెక్టర్ గాలి శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, వార్డు సభ్యులు అజీజ్ మియా, అశ్విని, నరేష్, నరేష్, కామేశ్వరి, కళ్యాణి, బిక్షం, గ్రామ పెద్దలు. లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, శ్రీను వెంకన్న, వినోద్ అంజయ్య, నాగరాజు, లింగయ్య, కనకయ్య, వెంకయ్య, హరీష్, మనోజ్, మహేష్, బాబు, యాదగిరి ఎన్ఎస్ ఎస్ సేవకులు, గ్రామ యువకులు, పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగింపు పై పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ నిరసనలు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక





కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో అమీన్పూర్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దండు రమేష్ యాదవ్ నేతృత్వంలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, తెల్లాపూర్ జీహెచ్ఎంసీ పరిధిలో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించి అహింస మార్గంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. పేదల జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు అజేయమైన గుర్తుగా ఉందని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమాల్లో నియోజకవర్గ స్థాయి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పిజెఆర్ సేవలు చిరస్మరణీయం

- పిజెఆర్ కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక




కార్మిక రంగానికి, బడుగు బలహీనవర్గాలకు మాజీ మంత్రి, కార్మిక నాయకులు పి. జనార్దన్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పిజెఆర్ 18వ వర్ధంతి పురస్కరించుకుని పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని పీజెఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని కార్మిక రంగ సంక్షేమం కోసం వారి హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి పీజెఆర్ అని కొనియాడారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని కార్మికుల హక్కుల పరిరక్షణలో పిజెఆర్ పాత్ర మరువలేనిదని అన్నారు. నిరంతరం బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం తపించిన పి జి ఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అనంతరం బిఆర్టియు కిర్బీ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కిర్బీ కార్మిక సంఘం నాయకులు మాధవరావు, యాదగిరి, వెంకటేష్, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పెద్దపల్లిలో పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బూషనవేణ సురేష్ గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ గౌడ్, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్రత్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో కాంగ్రెస్ నాయకులు ప్రాణాలర్పించారని అన్నారు. దేశంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి పేదలకు అండగా నిలిచింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ నాయకత్వంలో సర్పంచ్ ఎన్నికల్లో ఆదరించిన విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంకూరి అవినాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, నాయకులు భూతగడ్డ సంపత్, నెత్తెట్ల కుమార్ యాదవ్, తాడూరు శ్రీమాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బండారి సునీల్ గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నాంసాని శ్రీనివాస్, తిరుమలేష్, భూపేంద్ర ఫణి, గంగుల రాకేష్, వెంకటేష్, రవి, అమిరిశెట్టి సతీష్, నదీమ్, మసూద్, హకీం, మేడగొని శ్రీనివాస్ గౌడ్, సంతోష్, దేవరకొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చాల గ్రామంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం..

- జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రధాని కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పరాయి పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు దేశ స్థితిగతిని మార్చి అభివృద్ధి పథంలో నడిపించడంలో తనదైన పాత్రను పోషించింది అనేక ఒడిదుడుకులను తట్టుకొని నిలబడుతూ దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడంలో కాంగ్రెస్ పార్టీ కృషి ఎనలేనిది నేడు పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పార్టీ కోసం జెండా మోసి ముందు కు నడిపిస్తున్న నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వ్యాఖ్యలు కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపి స్తున్నారని అన్నారు, కార్యక్రమంలో మార్చాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భవ దినోత్సవం



చండూర్ డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక

రాజీవ్ గాంధీ చౌరస్తాలో చండూరు మున్సిపాలిటీ మండలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు కోరిమి ఓంకారం, మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, జెండా ఎగరవేసి స్వీట్లు పంచినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్రం తెచ్చిన పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ మన దేశానికి ఆణిముత్యం లాంటి ప్రధాన మంత్రులను అందించిన కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన మంత్రుల ను స్మరించుకుని వారి ఆశయాలకోసం అందరూ అంకితభావంతో పని చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు పల్లవి, కారింగు రామ్మూర్తి. పన్నాల లింగయ్య, పున్న ధర్మేందర్, బెల్లంకొండ శేఖర్, బీనపల్లి శేఖర్, భూతరాజు దశరథ, అయిత రాజు మల్లేష్, కల్లెట్ల మారయ్య, మాస కృష్ణ,దోమల పల్లి జంగయ్యా, మారగొని శివ, అందిరక శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ 129వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు.



కోదాడ : డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక)

మన్ కీ బాత్ 129వ ఎపిసోడ్ ప్రధాని నరేంద్ర మోది కార్యక్రమాన్ని ఆదివారం కోదాడ పట్టణంలోని బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో స్థానిక బిజెపి నాయకులు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ. ఈ కార్యక్రమం ద్వారా భారతీయ జనతా పార్టీలో స్థానిక స్థాయి నాయకులకు ప్రధాని సందేశాలను అందించే ఒక శ్రేణిబద్ధ కార్యక్రమం. అలాగే ఇలాంటి కార్యక్రమాల ద్వారా స్థానిక పార్టీ కార్యకర్తలలో ఐక్యతను పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెబోయిన వెంకటేష్ బాబు, ఓబీసీ జిల్లా నాయకులు కట్టుకోజు నాగేంద్ర చారి, ఓబిసి మండల అధ్యక్షుడు మారుతి కొండయ్య, శ్యామ్ మరియు తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తా

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

## గుడిబండ లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



కోదాడ : డిసెంబర్ 28(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి నేటికి 140 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారామి రెడ్డి, గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్ల నరసింహారెడ్డి, సోమపొంగు శ్రీను, ప్రేమ్చంద్ కుక్కడపు సైదులు, కందికొండ నరసయ్య, సీఎం శీను, మాదాసి నాగరాజు, సురవరపు వంశీ, ఇరుమళ్ళ రవి, పులి పున్నయ్య, మాదాసు శీను, ఖమ్మం ఉపేందర్, సుతారి జానీ, తదితరులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## జావీద్ హబీబ్ హెయిర్ సెలూన్ & బ్రిడల్ స్టూడియో ప్రారంభం



తెలంగాణ పత్రిక,కుత్బుల్లా పూర్,డిసెంబర్ 28

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 277 డివిజన్ మహాదేవపురం పరిధిలోని రాంకీ సెంటర్లో కుంభం జ్యోతి రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన జావీద్ హబీబ్ హెయిర్ సెలూన్, బ్రిడల్ స్టూడియోను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని సూచించారు. ఇలాంటి వ్యాపారాలు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచుతాయని పేర్కొన్నారు. నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్ధనోల సంజీవరెడ్డి, సతీష్ బాబు, మైసిగారి శ్రీనివాస్తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్
- తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్
- గాంధీ పేరు తొలగింపుతో బీజేపీ విధానం బట్టబయల
- ఆవిర్భావ వేడుకల్లో ప్రభాకర్, బత్తుల అంజి

అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 28, తెలంగాణ పత్రిక.




అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన నాయకులు కాంగ్రెస్ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సాధించిపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకేనని, తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. మూడు నర కోట్ల తెలంగాణ ప్రజల కలను నిజం చేసిన పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. దేశంలో గరీబో హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన మహానేత ఇందిరాగాంధీ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రజా సంక్షేమానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిను స్మరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం అత్యంత విచారకరమని అన్నారు. దీని ద్వారా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రజలకు స్పష్టంగా అర్థమవుతున్నాయని విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రజలు బీజేపీ విధానాలను గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన సమాధానం ఇస్తారని వ్యాఖ్యానించారు. దేశానికి, రాష్ట్రానికి గొప్ప నాయకత్వాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీని కాపాడుకొని, భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మాజీ పీఏసీఎస్ చైర్మన్ కరటూరు కృష్ణ, బత్తుల అంజి పువాల మంగపతి, కుంజా వినోద్, కొప్పుల రాంబాబు, పసుపులేటి గణపతి, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే పోచారం ను కలిసిన రామాలయం నూతన కమిటీ అధ్యక్షులు దొమ్మలపాటి చౌదరి

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 28.



కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ కాలనీలో గల రామాలయం నూతన కమిటీ అధ్యక్షులు ఆదివారం బాన్సువాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిశారు రామాలయం నూతన కమిటీని ఎన్నుకోగా నూతన అధ్యక్షునితో పాటు కాలనీ పెద్దలు దొప్పలపూడి శ్రీధర్, దమ్మాలపాటి ఉదయ్ భాస్కర్, నార్ల సాయి శ్రీనివాస్, వేములపల్లి ఆనంద్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిశారు. ఆలయ సమస్యలు కమ్యూనిటీ హాల్ నిర్మాణపు పనుల గురించి వివరించారు మిర్జాపూర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అభివృద్ధి పనులకు అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు ఇటీవలే కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే అదనపు నిధులను కేటాయించడంతో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. నూతన అధ్యక్షులుగా- దమ్మాలపాటి చౌదరి ,ప్రధాన కార్యదర్శిగా తొట్టెంపూడి శివకృష్ణ కమిటీ సభ్యులుగా- 1 చిలకపాటి ప్రశాంత్ , 2 గవినిహరికృష్ణ , 3 వేములపల్లి ఆనంద్ కుమార్, 4 సుబ్బారావు , 5 మధుపటేల్ , 6 నూతన్కి శ్రీనివాస్, 7 దుప్పలపూడి సుజాత, 8 దమ్మలపాటి పార్వతి, 9 నెక్కంటి రవీంద్ర, 10 శేషగిరి లను నూతన కమిటీగా ఎన్నుకున్నారు .

# కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

- బిఆర్ఎస్ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని కలిసిన కుత్బుల్లాపూర్ కురుమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు.

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28:



కురుమ సంఘం అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని తన నివాస కార్యాలయంలో “కుత్బుల్లాపూర్ కురుమ సంఘం“ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘం అభివృద్ధి సంఘానికి సంబంధించిన సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కురుమ సంఘం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కురుమ సంఘం ఇంచార్జ్ బట్ట పాలకృష్ణ కురుమ, చైర్మన్ బట్ట నరసింహ కురుమ, వైస్ చైర్మన్ జి.బాలరాజ్ కురుమ, అధ్యక్షులు నార్లకంటి బాలయ్య కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కురుమ, వైస్ ప్రెసిడెంట్ వై యాదగిరి కురుమ, పి మహేందర్ కురుమ, కె.అంజయ్య కురుమ, నార్లకంటి పెంటయ్య కురుమ, నార్లకంటి దుర్గయ్య కురుమ, సర్వోజీ సత్తయ్య, ఉల్పి సత్తయ్య కురుమ, ఉల్పి వెంకటేష్ కురుమ, నార్లకంటి రమేష్ కురుమ,నార్లకంటి కుమార్ కురుమ, ఏ.కె. శ్రీశైలం కురుమ, నరేష్ కురుమ మరియు సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ కు చట్టబద్ధమైన కమిషన్ ఏర్పాటు చేయాలి

- నేడు జగిత్యాలలో ఓసి నాయకుల సన్నాహాక సమావేశం
- ఓసి సామాజిక సంక్షేమ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి

తెలంగాణ పత్రిక డిసెంబర్ 28 జగిత్యాల జిల్లా ప్రతినిధి






ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేయడానికి గాను జాతీయ స్థాయిలో ఓసి లకు చట్టభద్దమైన కమిషన్ ఏర్పాటు చేయాలనీ ఓసి సామజిక సంక్షేమ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పద్మ నాయక సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిలేని సాగర్ రావులు కేంద్ర ప్రభుత్వాకి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జగిత్యాలలో కిషన్ రెడ్డి, సాగర్ రావులు మాట్లాడుతూ జనవరి 11న హన్మకొండలోని ఆర్ట్స్, సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో ఈడబ్ల్యూఎస్ పథకాన్ని పక్కద్బశీదిగా అమలు చేయడశీతో పాటు పాటు ఓసి ల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి సామాజిక సంఘాల ఆధ్వర్యంలో “ఓసి ల సింహ గర్జన“ పేరిట భారీ బహిరంగ సభ జరుగుతుందని పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయడానికి సోమవారం ఉదయం 10 గంటలకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మ నాయక సంక్షేమ సంఘం ఫంక్షన్ హాలులో ఓసి నాయకుల జిల్లా సన్నాహాక సమావేశం జరుగుతుందని దీనికీ జిల్లా లోని ఓసి నాయకులు, నాయకురాళ్లు హాజరు కావాలని వారు కోరారు. సమావేశం అనంతరం ఓసిల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని కిషన్ రెడ్డి, సాగర్ రావు లు తెలిపారు. జగిత్యాల జిల్లా స్థాయి సన్నాహాక సమావేశానికి ఓసి సామాజిక సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షులు పోలాడి రామా రావు ముఖ్య అతిథిగా హాజరువు తున్నారని, జాతీయ నాయకులు పెండ్యాల కేశవరెడ్డి తో పాటు జగిత్యాల రెడ్డి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు కోప్పుర వెంకట్ రెడ్డి, జగిత్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పుల్లూరి సత్యనారాయణ, జగిత్యాల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మోతే ఉమాపతి శర్మ, తదితరుల నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు.

# పీజేఆర్ సేవలు మరువలేనివి...! బండి రమేష్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28:



పేదల కోసం ప్రతినిత్యం పోరాడి, ఎంతో మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించిన ఘనత పీజేఆర్ కే దక్కుతుందని బండి రమేష్ అన్నారు. అనంతరం పీజేఆర్ 18 వ వర్ధంతి కార్యక్రమాన్ని పీజేఆర్ ఫౌండేషన్ కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ హాజరై పిజెఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల పక్షపాతిగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ స్వపక్షం అయిన విపక్షం అయిన ప్రభుత్వాలతో అలుపెరుగని పోరాటం చేసిన ప్రజానాయకుడు పి.జనార్ధనరెడ్డి అన్నారు. అసెంబ్లీలో తెలంగాణా ప్రాంతానికి సంబందించిన సమస్యలను సభ దృష్టికి తెచ్చిన గొప్ప నాయకులు పిజెఆర్ అని, పార్టీలకు అతీతంగా ఆయనని ఇష్టపడతారని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో వేలాది మంది పేద ప్రజలకు ప్రభుత్వం నుండి పట్టాలిపించిన ఘనత పిజెఆర్ దే నని కొనియాడారు.ఈ కార్యక్రమం లో పీజేఆర్ ప్రియ శిష్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, మాజీ వైస్ ఛైర్మెన్ లక్ష్మయ్య, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ బాబురావు, తూము శ్రావణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు, తూము శైలేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రఘు,సతీష్ రెడ్డి, అంబేద్కర్ నగర్ బస్తీ మాజీ అధ్యక్షులు కర్కరవీందర్, నారాయణ, జెల్లరాము, అంబటి శ్రీనివాస్, భాశెట్టి నర్సింగరావు, అంజిగౌడ్, తూము మనోజ్, ఎల్లేష్ యాదవ్, శివ చౌదరి, నర్సింహా, తూము సంతోష్, రాచమళ్ళ శేఖర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, గురజాల రాజు,మల్లేష్ యాదవ్, బోడ శివ, జి.రమేష్, చున్ను పాషా, టీంకు, జెల్ల సాయి, మల్లేష్,జక్కుల అశోక్, పాషా, జగన్, కృష్ణయ్య, సురేందర్, పార్టీ కార్యకర్తలు, పీజేఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తా

**– బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి బహదురుపల్లి వార్డ్ నెంబర్ 14 లోని జివిఆర్ విల్లాస్ లో సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జివిఆర్ విలాస్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సంఘం నాయకులు మంచినీటి సరఫరా, సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థతో పాటు మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ జివిఆర్ విల్లాస్ ప్రాంతంలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి, వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తుడుము పద్మా రావు, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంధాలయ ఛైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ మైసిగారి వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 130 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, పోలె శ్రీకాంత్,సీనియర్ నాయకులు వారాల వినోద్, శ్యామ్ నాయికోటి, సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన

తెలంగాణ పత్రిక డిసెంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు రఘునాథపాలెం మండలంలోని యాపిల్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం లోక్‌సభలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌రేగా) చట్టాన్ని రద్దు చేయుటకు ఆమోదం తెలుపడాన్ని, అలాగే జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇది బీజేపీ ప్రభుత్వ మొండి ఆలోచనలకు నిదర్శనమని వారు విమర్శించారు. ఈ కార్యక్రమం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ గారి అధ్యక్షతన నిర్వహించబడగా, ముఖ్యఅతిథిగా మానుకొండ రాధాకిషోర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు, గ్రామీణ ప్రజల జీవనాధారంగా మారిన ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో చెరుకూరి పూర్ణ, నర్సిరెడ్డి, రామ్మూర్తి నాయక్, బండి వెంకన్న, మాధవ్ శెట్టి హనుమంతరావు, కొంటెముక్కల నాగేశ్వరరావు, బాతుల సుధాకర్, లాల్ సింగ్, బాలాజీ, చిన్న నాయక్, రాము నాయక్, కోటేష్ నాయక్, సిద్ధిక్, కృష్ణారావు, మంద బుచ్చిబాబు, బండి నాగేశ్వరావు, సుధీర్, ప్రేమ్ కుమార్, మంద వెంకన్న, బొడ్డు వెంకన్న, లింగాల మహేష్, పెనుగూరి ప్రకాష్ రావు, బానోత్ ఉపేందర్ నాయక్, మంద ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**– నేలపట్ల ప్రజాప్రతినిధులకు తుంబూరు దయాకర్‌రెడ్డి దిశానిర్దేశం**

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం : ప్రజలు అప్పగించిన బాధ్యతను విస్మరించకుండా, గ్రామాభివృద్ధే పరమావధిగా నూతన ప్రజాప్రతినిధులు పనిచేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సూచించారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన నూతన ప్రజాప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఘన విజయం సాధించిన సర్పంచ్ నూకల శోభన్‌బాబు, ఉపసర్పంచ్ తుడుం శ్రీనివాసరావు, వార్డు సభ్యురాలు దుంపల వసంతకు దయాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ముగిశాయని, ఇకపై గ్రామంలోని ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. మంత్రి పొంగులేటి సహకారంతో నేలపట్లకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దండ్యాల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, నాయకులు జాల శోభన్‌బాబు, వార నాగరాజు, పాలపాటి కాంతారావు, తుడుం క్రాంతికుమార్, నూకల పూర్ణచంద్రరావు, తుడుం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ కామ్రేడ్ మోడెం శ్రీలత మల్లేష్ ను సన్మానించిన

**– సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ జక్కుల తిరుపతి....**

**– ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు జక్కుల విజయ .....**

నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక



దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సిపిఐ ఎంఎల్ పార్టీ అభ్యర్థి నూతన సర్పంచ్ కామ్రేడ్ మోడెం శ్రీలత మల్లేష్ ను ఘనంగా సన్మానించిన వామపక్ష పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ జక్కుల తిరుపతి, ప్రగతిశీల మహిళ సంఘం డివిజన్ అధ్యక్షురాలు జక్కుల విజయ ఈ సందర్భంగా కామ్రేడ్ తిరుపతి మాట్లాడుతూ విప్లవ భావజాలాలతో అనునిత్యం ప్రజాసేవకే అంకితం అయినటువంటి కామ్రేడ్ మోడం శ్రీలత మల్లేశం గెలుపు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు గోల్లేన అశోక్ మాజీ నాయకులు వలస రామ్మూర్తి, తడక కొమురెల్లి ,ఊరటి రాజిరెడ్డి, ఇసంపల్లి చిన్న బాబు, నాంపల్లి ఐలయ్య, గోర్కటి సదయ్య తదితరులు పాల్గొన్నారు

## 100 రోజుల ఉపాధి హామీ పనులను 125 రోజులకు పెంచిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ

**– బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక



జాతీయ కిసాన్ మోర్చ పిలుపు మేరకు 129 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ వరంగల్ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు బైరి నాగరాజు ఆధ్వర్యంలో నర్సంపేటలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతు వికసిత భారత్ జీ రామ్ జీ యోజన' గ్రామీణ ఉపాధిలో మనరేగా కంటే ప్రయోజనాత్మకమైన విప్లవాత్మక అడుగు అని తెలియచేశారు. విబిజి రాంజీ వల్ల ప్రయోజనాలు: 100 రోజులకు బదులు 125 రోజులు ఖచ్చితంగా పని కల్పించే హామీ ఆ నిర్ణీత సమయంలో పని లేని పక్షాన నిరుద్యోగ భృతి కల్పించనున్న మోదీ సర్కార్ వేతనాలు ఆలస్యమైతే అదనపు పరిహారం చెల్లించే బాధ్యత బిజెపి ప్రభుత్వానిది ₹1,51,282 కోట్ల రూపాయలు కేటాయించి కార్మిక సోదరులకు ఉపాధి కల్పిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ .గాంధీ కలగన్న 'గ్రామ స్వరాజ్యం' 'రామరాజ్యం' అనే ఆశయాల కలయికతోనే కేంద్ర ప్రభుత్వం 'వి బి జి రాంజీ కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. ఈ పథకంలో 'రామ్' అనే పేరు ఉండటం చూసి కాంగ్రెస్ పార్టీ అనవసరంగా రాద్ధాంతం చేస్తోంది. గత 15 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకానికి కేవలం లక్ష కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. కానీ, మోదీ నాయకత్వంలో గత 10 ఏళ్లలోనే 8 లక్షల కోట్ల రూపాయలను కార్మికుల సంక్షేమం కోసం వెచ్చిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం నుండి పోటీ చేసిన అభ్యర్థి కంభంపాటి పుల్లారావు , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహారములు , పట్టణ మాజీ కౌన్సిలర్లు జుర్రు రాజు , బోడ గోల్య , సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి , జూలూరి మనీష్ గౌడ్ , బచ్చు వెంకటేశ్వర్లు , వల్లే పర్వతాలు , జిల్లా కౌన్సిల్ మెంబర్లు దుంకదువ్వ రంజిత్ , గంగిడి మహేందర్ రెడ్డి , జల్లి మధు , మండల అధ్యక్షులు గూడూరు సందీప్ , తనుగుల అంబేద్కర్ , తడుక వినయ్ , రాధారపు అశోక్, నాయిని అశోక్ యువ మోర్చ జిల్లా నాయకులు అచ్చ దయాకర్ , కొంకిస విఘ్నేష్ గౌడ్ , కోమండ్ల సప్తగిరి , పల్లకొండ శ్రీను , బిజెపి నాయకులు పంజాల శ్రీరామ్ , దుగ్యాల సమ్మయ్య , మల్యాల సాంబమూర్తి , నూనె రంజిత్ , ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత , కందికొండ శ్రీను , తాళ్ళపెల్లి రాము , మనకి కి బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్ర బాబు , మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్ , కండగట్ల నాగరాజు , వరంగంటి రాజకుమార్ , చేను నరేష్ , వేల్పుల విక్రమ్ , బానోతు రాజేందర్ , యువ మోర్చ నాయకులు అబ్బరబోయిన రాజు , తప్పెట్ల సతీష్ , చిలువేరు అన్వేష్ , ఊరటి శ్రీకాంత్ , బైరాగోనీ రఘు , గుడెపు రంజిత్ , పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ కౌంటర్ లో మృతి చెందిన పాక హనుమంతుకు శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే



చండూరు డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక

ఒరిస్సా రాష్ట్రంలో పోలీసుల ఎన్ కౌంటర్ లోమరణించిన పాక హనుమంత ఆలియాస్ గణేష్ మృతదేహాన్ని ఆయన స్వగ్రామం నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో నల్లగొండ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో నాకు జూనియర్‌గా హనుమంత ఉన్నాడని తెలిపారు. హనుమంత నేను పి డి ఎస్ యు విద్యార్థి సంఘంలో పనిచేశామని గుర్తు చేసుకున్నారు. హనుమంత పీడిత ప్రజల కోసం తుది శ్వాస విడిచి వరకు కృషిచేసిన గొప్ప మహానీయుడని కొనియాడారు. బిజెపి ప్రభుత్వం ఖగర్ పేరుతో నక్సలైట్లను నిర్మూలించేందుకు చేపట్టిన చర్యలను మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,ఖండించారు. పేద ప్రజల కోసం పనిచేస్తున్న మావోయిస్టులను అరెస్టు చేసి జనజీవన స్రవంతిలో కలిపి విధంగా కృషి చేయాలి తప్ప.. ఎన్ కౌంటర్ చేసి ప్రాణాలు తీయడం కేంద్ర ప్రభుత్వానికి సబబు కాదని అన్నారు. యావత్తు ప్రజానీకం ప్రజల కోసం పనిచేసిన నాయకులను ఎప్పటికీ తమ గుండెల్లో పెట్టుకుంటారని తెలిపారు.

## దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28 :

బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో 18వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందంతో కలిసి ఈ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే బికేఆర్ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికవర్ వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, జె. మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, ప్రేమ్ కుమార్, జి. విశ్వనాథ్ గౌడ్, మహేష్, పలువురు స్థానిక నాయకులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించిన...! ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ :

బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన నివాస కార్యాలయం వద్ద కేపీ వినయ్ నూతన సంవత్సర డైరీని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరీ నిర్వాహకులను ఆయనను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపి శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతంగా కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, కాలే నాగేష్, నదీమ్ రాయ్, కుంటి మల్లేష్, ఆటో బలరాం, కాలే గణేష్, కుంట వేణు, బాల మల్లేష్, రాజు యాదవ్, మహిళా నాయకులు పద్మక్క, అరుణ రెడ్డి, కేపీ వీరేందర్, కేపీ మనోహర్‌తో పాటు పలువురు యువ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి హార్దిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంలోని రేకంపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొమ్ము సారయ్య కుటుంబాన్ని శనివారం రోజు పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు. మృతుని కుమారులకు ఈసంపల్లి కరుణాకర్ ఈసంపల్లి దావీదు ఒక క్వింటా రైస్ , కంటెస్టెడ్ సర్పంచ్ ఈసంపల్లి నాగలక్ష్మి–రాజు 50 కేజీ ల రైస్, కొలుగూరి కరుణాకర్ 2000/–రూపాయల ఆర్థిక సహాయం మృతుని కుమారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంద శ్రీనివాస్, రేకంపల్లి గ్రామ 4 వ వార్డు మెంబర్ ఇజ్జగిరి రాజన్న, రేకంపల్లి బి ఆర్ ఎస్ నాయకులు ఈసంపల్లి కరుణాకర్, కొలుగూరి భాస్కర్, మంద విజయం, కొలుగూరి తిరుపతి, మంద రమేష్, యూత్ నాయకులు ఈసంపల్లి మహేందర్, మంద అఖిల్ ,మంద కార్తిక్, ఈసంపల్లి విల్సన్, స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి



నల్లబెల్లి డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక

నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ (ఐ ఎన్ సి) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ స్థాపించి 140 సంవత్సరాలు పూర్తయిన ఈ మహత్తర సందర్భంలో నల్లబెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేసి మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు శుభాకాంక్షలను తెలియజేసిన నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్య పోరాటం నుండి భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిందని, రాజ్యాంగ విలువల పరిరక్షణకు తాము కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. పార్టీని బలపరిచే దిశగా కార్యకర్తలు మరింత చురుకుగా కార్యాచరణ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు పెద్దల కొమరారెడ్డి, కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య భవ్ సింగ్, ఉప సర్పంచ్ బాలాజీ, వికలాంగుల విభాగం స్టేట్ సెక్రటరీ అంగోత్ వీరన్న, రాపర్తి మల్లయ్య, నాయకులు అంగోత్ రఘు, అంగోత్ లక్ పతి, అనంతరావు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి



నల్లబెల్లి డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక

నారక్క పేట గ్రామానికి చెందిన శ్రీరాముల రామస్వామి శ్రీరాముల రాములు తల్లి గారైన శ్రీరాముల రాజీరమ్మ నిన్న అనారోగ్యంతో మృతి చెందగా ఈరోజు వారి భౌతిక దేహానికి పూల మాల వేసి, నివాళులు అర్పించి, వారి అంతిమయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి , పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ , గ్రామ సర్పంచ్ దండెం సంపత్ , ఉప సర్పంచ్ సూరబోయిన రాంబాబు ,మాజీ ఎంపీటీసీ ఓదెల రవి , గుండాల రాజకొంరయ్య ,యాపశెట్టి రమేష్, యూత్ అధ్యక్షుడు మొట్టె గణేష్, యూత్ మండల ఉపాధ్యక్షుడు ముట్నేని చంద్రశేఖర్, యూత్ ప్రధాన కార్యదర్శి తిప్పారపు ప్రభాకర్,ఉపాధ్యక్షుడు శ్రీరాముల జగన్, పెరమండ్ల సురేష్, మిడిదొడ్డి సురేష్, తిప్పారపు దయాకర్, చేన్నమల్ల సంపత్, దండెం శంకర్ లింగం,గార్ల తో పాటు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, మండల, గ్రామ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు అంతిమయాత్ర లో పాల్గొన్నారు.

# దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్

– డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య
– వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి

తెలంగాణ పత్రిక సూర్యపేట డిసెంబర్ 28

భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్ హౌస్) లో పార్టీ పతకావిష్కరణ చేసిన డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్యఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తల కు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ అంటే ప్రజల కోసం పోరాటం, కాంగ్రెస్ అంటే అభివృద్ధి,సంక్షేమం,కాంగ్రెస్ అంటే ప్రజల భవిష్యత్ అని దేశ స్వాతంత్ర్యానికి పునాది వేసి, సామాజిక న్యాయం, సమానత్వం,ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఏకైక పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మంది తో



ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు. 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పు కొచ్చారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు పార్టీలోని నాయకులు కారణ మన్నారు. సోనియమ్మ, పీవీ, మన్మోహన్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంజద్ అలీ, కక్కిరేణి శ్రీనివాస్, అబ్దుల్ రహీం ,నూకల సుదర్శన్ రెడ్డి, ఎలిమినేటి అభినయ్ ,గండూరి రమేష్, నాగుల వాసు,అయూబ్ ఖాన్ ,అన్నమయ్య రాము , సాయి నేత,తదితర ముఖ్య నేతలు పాల్గొనడం జరిగింది.

# బహదూర్‌పల్లి నుంచి ఐటీ కారిడార్‌కు బస్సు సర్వీసులు ప్రారంభం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా అపార్ట్మెంట్ కమిటీ సభ్యుల వినతి మేరకు అధికారులు ప్రాంతాన్ని సందర్శించి సమస్యలను పరిశీలించారు. మియాపూర్ డిపో డీఎంవీ వెంకటేశం, డిప్యూటీ ఆర్ఎం అపర్ణ కళ్యాణి చొరవతో బహదూర్‌పల్లి క్రాస్ రోడ్ నుంచి ఐటీ కారిడార్ ప్రాంతాలకు నూతన బస్సు సర్వీసులను ప్రారంభించారు. నిత్యం వృత్తి రీత్యా వేవ్ రాక్ (గచ్చిబౌలి), మైండ్ స్పేస్, జేఎన్‌టీయూ, ప్రగతి నగర్ ప్రాంతాలకు ప్రయాణించే ఉద్యోగులు, ప్రయాణికుల సౌకర్యార్థం బహదూర్‌పల్లి క్రాస్ రోడ్స్ నుంచి ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా అపార్ట్మెంట్ల మార్గంగా రెండు నూతన బస్సు సర్వీసులు ఏర్పాటు



చేశారు. ఈ బస్సులు ఉదయం 8.15 గంటలకు, 9.15 గంటలకు బహదూర్‌పల్లి క్రాస్ రోడ్స్ నుంచి ప్రయాణం ప్రారంభించి, రిటర్న్ జర్నీగా వేవ్ రాక్ నుంచి సాయంత్రం 4.00 గంటలకు, 5.00 గంటలకు తిరిగి అదే మార్గంలో సేవలు అందిస్తాయి. ఈ నూతన బస్సు సేవల ద్వారా ఐటీ కారిడార్



ప్రాంతాలకు సులభమైన, సమయపాలనతో కూడిన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రయాణికులు ఈ సేవలను సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు కోరారు.

# కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28:

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 279 డివిజన్ రోడమేస్త్రి నగర్ శ్రీరాం నగర్ బస్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రపంచంలోనే అత్యంత పురాతన రాజకీయ పార్టీగా, అనేక మంది మహనీయుల త్యాగాలు, సంకల్పాల ఫలితంగా ఏర్పడిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ, దేశ నిర్మాణంలోనూ కాంగ్రెస్ పార్టీ పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ కాగా, తెలంగాణ



రాష్ట్రాన్ని సాధించిపెట్టిన ఘనత కూడా కాంగ్రెస్‌కేనని అన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టానికి సంబంధించిన పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. అధికార బలం ఉందన్న అహంకారంతో కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. ప్రతి భారతీయుని గౌరవాన్ని దెబ్బతీసే ఈ నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరువు కాటకాల సమయంలో అట్టడుగు పేదలకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ పథకాలను నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అలాగే నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా కేసులు బనాయించి ప్రజావ్యతిరేక విధానాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేంద్రం కుట్రలకు పాల్పడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, సిద్ధనోల్ల సంజీవరెడ్డి, పండరి రావు, ఎం.డి. లయక్, అరుణ్, అజయ్, గఫ్ఫార్, మహేష్, లక్ష్మీ, కామేష్, రహీమ్, అహ్మద్, విశాల్, రమేష్, శశికళ, సరస్వతి, రాణి, రామచందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీల లెక్క అసెంబ్లీలో తేలుస్తాం

– బీఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపీ వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ :

రేపటి నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ప్రజలను మోసం చేసిన తీరును అసెంబ్లీ వేదికగా ప్రజలకు తెలియజేస్తూనే, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపీ వివేకానంద్ తెలిపారు. కొంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అడుగడుగునా వివక్షకు గురై వలసలకు కేంద్రంగా మారిన పాలమూరును సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు బీఆర్ఎస్ పాలనలోనే పూర్తయ్యాయని గుర్తు చేశారు. మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత రెండేళ్లలో ఒక్క తట్టెడు మట్టిని కూడా కదిలించలేదని విమర్శించారు. రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల మృతులు, ఆటో డ్రైవర్లు, రైతుల ఆత్మహత్యల అంశాలపై కూడా కచ్చితంగా నిలదీస్తామని తెలిపారు. రైతుబంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చి పదివేలకు బదులుగా 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతు భరోసాను రెండు పర్యాయాలు ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. వరి ధాన్యంతో పాటు అన్ని పంటలకు బోనస్ ఇస్తామని ప్రచారం చేసి చివరకు బోనస్‌ను కూడా




ఎగ్గొట్టిందని విమర్శించారు. పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశంపై స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సభలోనే ప్రశ్నిస్తామని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వ వైఖరిని అసెంబ్లీ వేదికగానే ఎండగడతామని అన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన సర్పంచులకు నిధులు ఇవ్వబోమని కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు అహంకారంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. జిహెచ్ఎంసీలో 22 మున్సిపాలిటీలను విలీనం చేస్తూ ప్రభుత్వం చేసిన అశాస్త్రీయ ప్రయత్నాన్ని కూడా సభలో చర్చించాలని డిమాండ్ చేశారు. ఊకదంపుడు ప్రసంగాలు కాదు, ఖచ్చితమైన సమాధానాలు కావాలని, ప్రతిపక్షాల మైకులు కట్ చేయకుండా ప్రజా సమస్యలపై స్పష్టమైన చర్చ జరగాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రతి అంశాన్ని కులంకుశంగా చర్చించి ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ వేదికగా ఎండగడతామని స్పష్టం చేశారు.

# ఖబర్దార్ బంగ్లాదేశ్ కుక్కల్లారా ఖబడ్దార్ ఖబర్దార్...!

- బంగ్లాదేశ్‌లో హిందువుల పై జరుగుతున్న మారణ హోమం వెంటనే నిలిపివేయాలి
- హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవిన్ రెడ్డి

హయత్ నగర్ డిసెంబర్ 28 (తెలంగాణ పత్రిక ):

బంగ్లాదేశ్‌లో హిందువుల పై జరుగుతున్న మారణ హోమం వెంటనే నిలిపివేయాలని నిరసిస్తూ హయత్ నగర్ (హరి నగర్)రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమం లో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవిన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువుల పై



జరుగుతున్న దాడులు అత్యంత అమానుషమైనవి. మత స్వేచ్ఛ,మానవ హక్కులు అన్నవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. అక్కడ జరుగుతున్న మారణహోమాన్ని అంతర్జాతీయ సమాజం వెంటనే గమనించి, బాధితులకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలి. భారత ప్రభుత్వం ఈ విషయంపై కఠినంగా స్పందించి,బంగ్లాదేశ్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలి.ఎక్కడ ఉన్నా హిందువుల రక్షణ కోసం మనమంతా ఏకతాటి పై నిలబడాలి. హింసకు వ్యతిరేకంగా, మానవత్వానికి మద్దతుగా ఈ నిరసన కార్యక్రమం నిర్వహించడం గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి,బీజేపీ జిల్లా కార్యదర్శి బండారి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోవింద చారి, బీజేపీ నాయకులు జంజ్యు నాయక్,వస్పరి వెంకటేష్,శక్తి సింగ్,ఎర్ర శ్రీకాంత్, ఇతర నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# వీ బీ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాల్సిందే

- సర్పంచులు : బూత్కూరి వెంకటరెడ్డి , దున్నా శ్రీనివాస్.
- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం

డిసెంబర్ 28 (తెలంగాణ పత్రిక ):

బిజెపి కేంద్ర ప్రభుత్వం వీ బీ జి రామ్ జి పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర పిసిసి పిలుపు మేరకు ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోళ్ళ నర్సిరెడ్డి అధ్యక్షతన ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



2005లో సోనియాగాంధీ సారథ్యంలో మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఏర్పడిన ప్రభుత్వం హయంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు పట్టణాలకు వలస పోకుండా తీసుకొచ్చిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించకుండా కావాలనే పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పేరు మార్చటం జాతిపిత మహాత్మా గాంధీని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అవమాన పరుస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ పేరుతోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరారు. వారు తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి, గుండు శ్రీనివాస్,చిల్లంచర్ల సత్యనారాయణ, గుండు చిన్న శ్రీను, కాసాని వెంకన్న, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్ దున్నా లింగయ్య, నాగవరపు రాము, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్,, షేక్ నాజీయా రియాజ్, గుండు విజయ రామారావు, పల్లపు శ్రీనివాస్, కాసాని శివకృష్ణ,పాతకోట్ల రాము,షేక్ మౌలానా, జలాలుద్దీన్, శ్రీరాముల శ్రీనివాస్, పాలకి రవి, పాండవ నరసయ్య, తరుణ్ రెడ్డి,నక్క సతీష్ దున్న దినేష్,దున్న శ్రీను, మన్నేం సత్యనారాయణ రెడ్డి, అరవింద్, బాలేమియా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్‌ల ఫోరం మండలం అధ్యక్షులుగా తలారి స్వప్న ఎన్నిక

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )

గతంలో మాదిరిగానే గ్రామంలో అందరు ఐక్యంగా ఉండి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. గ్రామపంచాయితీల ఉపసర్పంచ్‌లు పాల్గొని ఈ ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్‌ల హక్కులు, సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించిన అనంతరం ఉపసర్పంచ్‌ల ఫోరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఉప సర్పంచ్ ల ఫోరం పెద్దపల్లి మండల అధ్యక్షురాలిగా తలారి స్వప్న-సాగర్ (అందుగుల పల్లి) రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు ఫోరం కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గుమ్మడి సోని విజయ్ (రాగినేడు), ఉపాధ్యక్షులుగా



గున్నాల రాములు (కనగర్తి), కేశవేని అశోక్ యాదవ్ (మూలసాల), గుర్రం శ్రీధర్ (మారేడుగొండ), వంగ అనిల్ (భోజన్నపేట), పాలేటి వెంకటేష్ యాదవ్ (గౌరెడ్డిపేట), ప్రధాన కార్యదర్శులుగా గాజుల ప్రవీణ్ కుమార్ (కాపులపల్లి), కొండ శ్రావణ్ కుమార్ (రంగాపూర్), సిలారపు శ్రీనివాస్ (కొత్తపల్లి), కార్యదర్శులుగా మిట్టపల్లి వెంకటేష్ (పెద్దబొంకూర్) సుద్దాల స్రవంతి వెంకటేష్ (అప్పన్నపేట), బీటి అశోక్ (కుర్మపల్లి), తొగరి రాజేశం (గుర్రాంపల్లి), సంయుక్త కార్యదర్శులుగా పర్స లక్ష్మి-శంకరయ్యయాదవ్ (పెద్దకల్వల), బోయిని ఓదెలు (గోపయ్య పల్లి), కోశాధికారిగా పంబాల రాజు యాదవ్ (బొంపల్లి), సహాయ కార్యదర్శి గా కలవేని అనూష (ముత్తారం), మడుపు జయలక్ష్మి (రాంపల్లి)ని ఎన్నుకున్నారు. అనంతరం ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు ఎన్నికైన తలారి స్వప్న మాట్లాడుతూ, తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఉపసర్పంచ్‌లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం ఉపసర్పంచ్‌ల మధ్య ఐక్యతను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# విద్యా వైద్య రంగాలకు నా తొలి ప్రాధాన్యం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

- గ్రామీణ ప్రజల ప్రాణాలు కాపాడడంలో ఆర్ఎంపీల సేవలు అమూల్యమైనవి

అశ్వారావుపేట ఆర్ సి, డిసెంబర్ 28, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మండలం, వినాయకపురం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించడంలో ఆర్ఎంపీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. వినాయకపురం గ్రామంలో చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఆర్ఎంపీడబ్ల్యూఏ మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో చిన్నచిన్న అనారోగ్య సమస్యల నుంచి అత్యవసర పరిస్థితుల వరకు ముందుగా స్పందించేది ఆర్ఎంపీ



వైద్యులేనని అన్నారు. గ్రామీణ ప్రజల ప్రాణాలను కాపాడటంలో ఆర్ఎంపీల సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రభుత్వ వైద్య సేవలు అందని ప్రాంతాల్లో ఆర్ఎంపీలు ప్రజలకు నమ్మకమైన వైద్య సహాయకులుగా మారారని తెలిపారు. అయితే ఆర్ఎంపీ వైద్యులు తమ పరిధిని దాటి చికిత్సలు చేయకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా నిబంధనలను పాటిస్తూ సేవలు అందించాలని హితవు పలికారు. ఆర్ఎంపీలకు సంబంధించిన సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తనకు విద్య, వైద్యం అంటే ప్రత్యేకమైన మక్కువ ఉందని, అందుకే ఈ రెండు రంగాలకు ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఆర్ఎంపీడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షులు కొమరయ్య, రామ్మూర్తి, రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, గ్రామీణ వైద్యులు, సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించడం పై రాయికోడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన

తెలంగాణ పత్రిక ప్రతినిధి డిసెంబర్ 28

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ పేరు తొలగించడం పై కేంద్రం ప్రభుత్వం వైఖరికి నిరసనగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య, మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గాంధీ చిత్రపటలతో పీఎం డౌన్ డౌన్,ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు గ్రామాల సర్పంచులు



మాజీ ఎంపిటిసిలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 11న జరిగే ఓసి సింహ గర్జన సభకు తరలి రావాలని పిలుపునిచ్చిన

- ఓసి జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా



నల్లబెల్లి డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండల ఓసి జేఏసీ ఆధ్వర్యంలో జనవరి 11 వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో జరగబోయే ఓసి సింహ గర్జన సభకు అన్ని కుల సంఘ బంధువుల ందరూ తరలిరావాలని సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఓసి సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.కార్యక్రమంలో ఓసి జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా కోశాధికారి గందె.శ్రీనివాస్ గుప్తా రెడ్డి సంఘం మండల అధ్యక్షులు మల్లాడి జయపాల్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు వెలమ పరపతి సంఘం డివిజన్ అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వరరావు అన్ని కుల సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## ఆట రీజినల్ డైరెక్టర్ కి ఆత్మీయ సన్మానం.



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 28

పూర్వ విద్యార్థి వేణుగోపాల్ రెడ్డి ఆట సంస్థ ద్వారా అందిస్తున్న వితరణకు గంభీరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి పాలకవర్గం ఆత్మీయ సన్మానం గ్రామపంచాయతీ కార్యాలయంలో చేశారు గ్రామ అభివృద్ధిలో మాతోపాటు భాగస్వాములుగా ఉండాలని సర్పంచ్ పాలకవర్గం కోరారు ఈ సందర్భంగా గ్రామానికి అవసరమైన ఎల్ఈడి బల్బులు ఇవ్వాలని సర్పంచ్ పాలకవర్గం కోరగా వేణుగోపాల్ రెడ్డి సుముఖతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నరసయ్య గౌడ్ తోపాటు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట గ్రామ ప్రజల తీర్పు దేశానికి ఆదర్శం జేఎంఐ ప్రశంస

- గంభీరావుపేటను సందర్శించిన జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ప్రతినిధుల బృందం
- గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ నరసయ్య గౌడ్‌ను జేఎంఐ గౌరవ సన్మానం






గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 28

డబ్బు మద్యం ప్రలోభాలు ఒత్తిడిలకు బెదిరింపులకు మభ్యపెట్టడం వంటి వాటికి లొంగకుండా నిజాయితీగా నిజమైన నాయకత్వమును ఎంపిక చేసుకున్న గంభీరావుపేట ఓటర్లు భారతదేశానికి ఆదర్శమని జేఎంఐ బృందం అభినందించారు మూడు దశాబ్దాల కాలంగా ప్రజలకు సన్నిహితంగా ఉంటూ ప్రజాభిమానాన్ని చురగుని ప్రజలకు సేవలు అందించగా యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు డబ్బు లేకుండా ఎన్నికలు జరపవచ్చని గంభీరావుపేట ప్రజలు నిరూపించారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో గంభీరావుపేట ప్రజల ఓటర్ల తీర్పు చెరగని ముద్ర వేయడమే కాదు భవిష్యత్తులో ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తుందని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జెఎంఐ సభ్యులు కన్నారపు పరశురాములు కలాలు నరేందర్ దేవరకొండ బాలకృష్ణ కొమ్ముల సురేందర్ బుష బోయిన సురేష్ వల్లల ఐలేష్ కమలాకర్ జాల రాము రావు చాతరాజు సిహెచ్ యాదగిరి బి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సిగాచీ పరిశ్రమ అగ్ని ప్రమాదం: సీఈవో అమిత్ రాజ్ సిన్హా అరెస్ట్

**– 14 రోజుల జుడీషియల్ రిమాండ్‌కు తరలింపు**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచీ ఇండస్ట్రీస్‌లో ఈ ఏడాది జూన్ 30న జరిగిన ఘోర అగ్ని ప్రమాదానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 54 మంది కార్మికులు మృతి చెందగా, కేసులో నిందితుడిగా ఉన్న సిగాచీ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అమిత్ రాజ్ సిన్హాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అగ్ని ప్రమాద ఘటనపై భానూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.184/2025గా BNS సెక్షన్లు 105, 110, 118(1), 118(2) ప్రకారం కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితుడైన అమిత్ రాజ్ సిన్హాను డిసెంబర్ 27 సాయంత్రం అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. అనంతరం గౌరవ న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జుడీషియల్ కస్టడీకి ఆదేశాలు జారీ చేసింది. జూన్ 30న ఉదయం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచీ పరిశ్రమలో స్ప్రేయర్ డ్రయ్యర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పేలుడు సమయంలో అక్కడ 700



నుంచి 800 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవ్వగా, పరిశ్రమ భవనంలోని భారీ కాంక్రీట్ నిర్మాణాలు కూడా కూలిపోయాయి. ప్రమాద తీవ్రతకు ఐదుగురు కార్మికులు సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఇలంగోవన్ మృతి చెందగా, మొత్తం 54 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఘటన సమయంలో పరిశ్రమలో 189 మంది సిబ్బంది విధుల్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మంటలను అదుపులోకి తీసుకురావడానికి 11 ఫైర్ ఇంజిన్‌లను వినియోగించారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ, కంపెనీ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని తన నివేదికలో స్పష్టం చేసింది. ముఖ్యంగా బ్లో ఎయిర్ హ్యాండ్లర్ శుభ్రతలో నిర్లక్ష్యం, డ్రయ్యర్‌లో దుమ్ము పేరుకుపోవడం,



ఉష్ణోగ్రత నియంత్రణలో లోపాలే పేలుడుకు దారి తీసినట్లు గుర్తించారు. అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సాయంగా పరిహారం అందించగా, కంపెనీ కూడా బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం ప్రకటించింది. ఆచూకీ లభించని కార్మికుల కుటుంబాలకు ప్రత్యేక సహాయం అందించారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు.

# పన్ను కట్టమంటే రాజకీయ కక్షా? ఎస్వీ ఫంక్షన్ హాల్ యాజమాన్యం పై వార్డు సభ్యుల ధ్వజం

**– నో డ్యూ సర్టిఫికెట్ ఏలా వచ్చింది – పత్రాలతో ప్రజల్లో చర్చకు సిద్ధం**

**– ఫంక్షన్ హాల్ కు పూర్తి అనుమతుల పత్రాలతో పన్నుల రసీదులతో చర్చకు సిద్ధమా**

**– ఆ పార్టీ లేకపోతే నీ జీవితం ఏక్కడ నీ జీవితం ఆ పార్టీ బిక్ష**

భిక్కనూరు,డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్ యాజమాన్యం తీరుపై స్థానిక వార్డు సభ్యులు కర్రోళ్ళ రాజు, గజ్జె వేణు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల యాజమాన్యం విడుదల చేసిన పత్రికా ప్రకటన తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న విఫల ప్రయత్నమని వారు కొట్టిపారేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ, వ్యక్తిగత ఆరోపణలు మానుకొని అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**పన్నుల ఏగవేతపై నిలదీత**

గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన పన్నులను సక్రమంగా కట్టమని అడగడం ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతని, దానిని రాజకీయ కక్షగా చిత్రీకరించడం హాస్యాస్పదమని వారు పేర్కొన్నారు. “జిల్లా కేంద్రం అని సాకులు చెబుతూ పన్నులు



ఎగ్గొట్టే మీరు, సామాన్యుల దగ్గర మాత్రం జిల్లా స్థాయి అద్దెలు ఎందుకు వసూలు చేస్తున్నారు?“ అని వారు ప్రశ్నించారు. లాభాలు గడించడంపై ఉన్న శ్రద్ధ, గ్రామాభివృద్ధికి చెల్లించాల్సిన పన్నులపై ఎందుకు లేదని నిలదీశారు. గతంలో పార్టీ సమావేశాలకు ఫంక్షన్ హాల్‌ను ఉచితంగా ఇచ్చామన్న యాజమాన్యం వ్యాఖ్యలపై వార్డు సభ్యులు ఘాటుగా స్పందించారు. ఒకవేళ అది నిజమే అయితే, అప్పట్లో పన్నులు కట్టకుండా ఉండేందుకు అప్పటి పాలకులకు ఇచ్చిన ముడుపులుగానే భావించాల్సి ఉంటుందని ఆరోపించారు. నిబంధనల ప్రకారం నడుచుకోమంటే భుజాలు తడుముకోవడం ఎందుకని వారు ప్రశ్నించారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి పన్ను సవరణ కోసం ఎన్నిసార్లు పంచాయతీ అధికారులకు దరఖాస్తు చేయడం జరిగింది దానికి సంబంధించిన రసీదులు చూపించగలవా అని కోరారు.

**బహిరంగ చర్చకు సిద్ధమా?**

సి ఎస్ ఆర్ నిధులు, గ్రామాభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు యాజమాన్యానికి లేదని వారు విమర్శించారు. చట్టపరమైన చర్యల పేరుతో చేసే బెదిరింపులకు తాము భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

**వార్డు సభ్యుల సవాల్:**

అసలు మీ హాల్ కట్టడానికి అనుమతి తీసుకున్నది ఎంత కట్టినది ఎంత వివరాలు పత్రికా ముఖంగా తెలియజేయాలని సవాల్ విసిరారు. వార్డు మెంబర్ గజ్జే వేణు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి నా కుటుంబం నుండి కట్టాల్సిన అన్ని పన్నులు కట్టి వార్డు మెంబర్ కు నామినేషన్ వేయడం జరిగింది. దానికి సంబంధించిన రసీదుల తో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాను అని తెలియజేశాడు. “మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఫంక్షన్ హాల్ అనుమతులు మరియు పెండింగ్‌లో ఉన్న పన్ను బకాయిలపై బహిరంగ చర్చకు సిద్ధమా? బకాయిలు చెల్లించే వరకు ప్రజా పక్షాన మా పోరాటం ఆగదు.“ అని తెలియజేసారు త్వరలో ఇంకా సాక్ష్యాలతో మీ ముందుకు వస్తాం అని తెలియజేసారు..

# నూతన సంవత్సరవేడుకలు విషాదం కాకూడదు

**– కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి, డిసెంబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి తప్పానిర్లక్ష్యం కారణంగా విషాదంగా మారకూడదన్నారు. డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచి కామారెడ్డి జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉంటుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తుందని ఆయన వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రధాన కూడళ్లలో ప్రత్యేక పోలీస్ బృందాలు వాహనాల తనిఖీలు నిర్వహిస్తాయని ఎస్పీ



తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా న్యూ ఇయర్ కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఫామ్హౌస్‌లు, క్లబ్బులు, గేటెడ్ కమ్యూనిటీలలో అనుమతి లేకుండా వేడుకలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు భయాందోళన కలిగించే క్రాకర్స్, టపాసులు, అధిక శబ్దం కలిగిన డీజేలు, ఆర్కెస్ట్రా సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై పూర్తిగా నిషేధం ఉందన్నారు. జిల్లాలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, రహదారులు బ్లాక్ చేయడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేయడం, నిషేధిత డ్రగ్స్, గంజా వంటి మత్తు పదార్థాల విక్రయం, వినియోగానికి పాల్పడితే నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు**

మైనర్లకు వాహనాలు ఇవ్వడం, మైనర్‌లకు మద్యం విక్రయించడం నేరమని, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించిన వాహనాలు, శబ్ద కాలుష్యం చేస్తే వాహనాలు సీజ్ చేస్తామని ఎస్పీ తెలిపారు.

## మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చాటిన ప్రశాంతి స్కూల్ విద్యార్థులు

దేవరప్పుల, డిసెంబరు 28 (తెలంగాణ పత్రిక):



ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన జోనల్ లెవెల్ అబాకస్ వేదిక మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో మండల కేంద్రం లోని శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా గెలుపొందిన శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు విభాగాల వారిగా అబాకస్ జూనియర్ లెవెల్ – 1 విభాగం లో 3వ తరగతి విద్యార్థి పురుగుల లక్ష్మీ ప్రసన్న మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ తెలిపారు. అదేవిధంగా విజువలైజేషన్ విభాగంలో 5 వ తరగతి విద్యార్థి బి. సాయి కుమార్ రెండవ స్థానాని కైవసం చేసుకున్నట్టు ఆయన వెల్లడించారు.

## ఈనెల30న పాపన్నపేట వేంకటేశ్వర స్వామీ ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

**– ఆలయ పూజారి చెరువుపల్లి విశ్వనాథ శర్మ**

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్29:(తెలంగాణ పత్రిక)

ఈ నెల 30న (మంగళవారం)మండల కేంద్రమైన పాపన్నపేటలో పాతూరు శ్రీ లక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి చెరువుపల్లి విశ్వనాథ శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిస్తారని భక్తులు శ్రీస్వామి వారిని ఉత్తర ద్వారం నుండి దర్శించుకుంటే ఎంతో పుణ్య ఫలం లభిస్తుందనీ వెల్లడించారు. ఉదయం 06.00 గం.కు ప్రత్యేక అభిషేకాలు అనంతరం ఉత్తర ద్వార దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎల్ ఓ సీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామానికి చెందిన తీగల స్వరూప అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరగా వారి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి 75,000/- వేల రూపాయల విలువ గల ఎల్ ఓ సీ చెక్కును శనివారం రోజున స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తన క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపేట గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, గన్నమనేని తిరుపతి రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దోనె బండ తండాలో తాగునీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్

దేవరుప్పుల, డిసెంబర్ 28 (తెలంగాణ పత్రిక):



మండలంలోని పెద్ద తండా గ్రామ పంచాయతీ పరిధిలోని దోనెబండ తండాలో ఆదివారం గ్రామసర్పంచ్ గుగులోత్ రాధా కొక్యా నాయక్ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించారు. గత సర్పంచ్ పదవి కాలం ముగింపు నుంచి ఆ తండాలో రెండేళ్లుగా ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించినప్పటికీ తాగునీటి సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ రాధా కోక్యా నాయక్ ప్రత్యేక పైపులైన్ వేయించి తాగునీటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వెంటనే తాగు నీటిని పరిష్కరించినందుకు తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.

## నూతన సర్పంచ్‌లతో జనగామ లో తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం

**– ఆకట్టుకున్న మిట్టపల్లి సురేందర్ పాటమ్మా రాంబాబు మాటముచ్చట**




కామారెడ్డి, డిసెంబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని మండలాల గ్రామాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆదివారం (28-12-2025) జనగామ గ్రామంలో తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సుభాష్ రెడ్డి అధ్యక్షత వహించగా, ప్రముఖ గాయకులు మిట్టపల్లి సురేందర్, పాటమ్మా రాంబాబులతో నిర్వహించిన ‘మాటముచ్చట’ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి సంభాషణలు, అనుభవాలు, ప్రజాజీవితంపై చేసిన వ్యాఖ్యలు సమావేశానికి హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల బలోపేతంపై విస్తృతంగా చర్చ జరిగింది. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా సమన్వయంతో పని చేయాలని సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి గారి శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిబి పేటలో ఘనంగా హరిహర అయ్యప్ప స్వామి ఊరేగింపు




కామారెడ్డి, డిసెంబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఊరేగింపు ఆదివారం సాయంత్రం అంగడి మొదలుకొని గ్రామ పురవీధుల గుండా బ్రహ్మాండంగా జరిగింది, ఇందులో మున్నూరు కాపు సంఘ సభ్యులు కోలాటాలు మరియు స్వాములు, మాతాస్వాములు ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా కదిలారు, ఇట్టి కార్యక్రమం లో ఉప్పల సాయినాథ్, భూమా గౌడ్ అయ్యప్ప స్వాములు, మాతాస్వాములు ప్రముఖులు పాల్గొన్నారు, అందరికీ ప్రసాదం పంపిణీ పంపిణీ చేశామని అయ్యప్ప సేవ సంఘం అధ్యక్షులు చందుపట్ల విట్టల్, కార్యదర్శి భాశెట్టి నాగేశ్వర్, కోశాధికారి పరశురామ గౌడ్, గురు స్వామి చంద్రశేఖర్, ఉపసర్పంచ్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ**

తెలంగాణ పత్రికదమ్మపేట,(డిసెంబర్ 28)

దమ్మపేట మండల కేంద్రంలో సంత రోడ్డు లో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దమ్మపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు సమావేశమై మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహన్నికి పూలమాలలు, పుష్పాలతో పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ముందస్తుగా దమ్మపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు జెండా ఆవిష్కరణ



చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పానుగంటి సుబ్బారావు, అత్తులూరి వెంకటేశ్వరరావు, రామబ్రహ్మం, చవ్వా పోలయ్య, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహన్నికి పూలమాలలు వేశారు. సేవాదళ్ సభ్యులు గట్ల సర్వేశ్వరరావు, అయ్యప్ప, ఉలవల రాంబాబు జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్, రాహుల్ గాంధీ నాయకత్వం, రేవంత్ రెడ్డి నాయకత్వం, జారే ఆదినారాయణ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. నాయకులు పగడాల రాంబాబు స్వీట్లు పంచి పెట్టించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు నాయకులు వేముల శ్రీను, వనమాల శ్రీనివాసరావు, గట్ల నాగరాజు, పగడాల కృష్ణ, బోయిన రామకృష్ణ, పసుమర్తి చిన్నబాబు, తాళ్ళ శంకర్, శ్రీరామమూర్తి, దాసరోజు రామారావు, పానుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ**
**పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు**

కోదాడ : డిసెంబర్ 28(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు లు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 22వ వార్డు సాయి నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తూణం కృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించి అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి



మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు దేశంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైంది అన్నారు. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టిన పరిశ్రమలు పెట్టిన బ్యాంకులను జాతీయం చేసిన రైతులకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ మతతత్వంతో దేవుళ్ళ పేరిట రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి నాయకులకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, సీనియర్ తూనం కృష్ణ, పత్తిపాక జనార్ధన్, బాబా, సుందరి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ రెడ్డి, గద్దె రఘు, రాణబోతు సత్యనారాయణ రెడ్డి, వీరబాబు, నవీన్, గోపి రెడ్డి, చల్మారెడ్డి, ఉప్పు నవీన్, వీరారెడ్డి,స్వాతి,ఇందిరా,బోధ సత్యనారాయణరెడ్డి, వెంకట్రావు,సైదులు, భాగం కోటయ్య, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధి కోదాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**-రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్**
**-ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు**

కోదాడ : డిసెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ భరోసా పథకంతో మూడున్నర కోట్ల రూపాయలతో ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు అండగా నిలిచామని తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ధి కోదాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అందరం



ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించుకోగలమని తెలిపారు. వేగంగా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు క్రియేటివిటీ స్కిల్స్ ను పెంచుకొని వృత్తిలో రాణించాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు మాట్లాడుతూ కోదాడలో ఫోటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వపరంగా ఫోటోగ్రాఫర్లకు సంక్షేమ పథకాలు



అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు వనపర్తి వర్మ, ప్రధాన కార్యదర్శి కరీశ స్వామి, కోశాధికారి నక్క సురేష్ బాబు తదితర కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలు,గౌరవ అధ్యక్షులు బొమ్మల వెంకన్న, జూలూరు బసవయ్య, జెమిని నరేష్, పిల్లుట్ల వెంకట్, కలర్ ల్యాబ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవయే - మాధవసేవ

**- ఆలయ ఫౌండేషన్ స్థాపించిన పరికిపండ్ల నరహరి ఐఏఎస్**
**- ఎంతోమంది జీవితాల్లో వెలుగు నింపిన ఆలయ ఫౌండేషన్**

ఆత్మకూర్: డిసెంబర్ 28, (తెలంగాణ పత్రిక):

సాధారణమైన టైలర్ కుటుంబంలో జన్మించి, సామాజికంగా-ఆర్థికంగా ఎన్నో ఒడిదొడుగులను ఎదుర్కొని భారతదేశం గర్వించదగిన స్థాయికి ఎదిగిన వ్యక్తి పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ . 2001లో సివిల్స్ పరీక్షల్లో ఆల్ ఇండియా 84వ ర్యాంక్ సాధించి మధ్యప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారిగా నియమితులయ్యారు. మునిసిపల్ కమిషనర్ నుండి ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వరకు వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజాపాలనలో తనదైన ముద్ర వేశారు. హమారా లాడ్లి లక్ష్మి యోజన, భేటీ బచావోభేటీ పడావో



పథకాలకు పునాదులు వేయడం, హరియాలి కార్యక్రమంతో ఒకే రోజు లక్ష మొక్కలు నాటించడం, ఇండోర్‌ను దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిపిన స్వచ్ సర్వేక్షణ విజయాలు, స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్స్ ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అనేక సంస్కరణలకు నాయకత్వం వహించారు. ఈ సేవలకు గాను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనేక అవార్డులతో పాటు రాష్ట్రపతి అవార్డును కూడా అందుకున్నారు. ప్రభుత్వ సేవలతో పాటు తన పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ ఆలయ ఫౌండేషన్‌ను స్థాపించారు. ఈ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. మారుమూల గ్రామాలు, తండాల్లో ఉచిత వైద్య శిబిరాలు, తలసెమ్మియా పిల్లల కోసం వందలాది రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. వేల మందికి పైగా వికలాంగులకు కృత్రిమ అవయవాలు, వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు అందిస్తూ వారి జీవితాల్లో స్వావలంబనను నింపుతున్నారు. అలాగే పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు, యువతకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. బసంతనగర్‌లో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆసుపత్రిని నిర్మించి వేల మందికి నిరంతర ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు.

## వెలుగు రిపోర్టర్ ను పరామర్శించిన ఐబి ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు

తెలంగాణ పత్రిక డిసెంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

కూసుమంచి: హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రి నందు ఇటీవల కాలుకు సంబంధించిన శస్త్ర చికిత్స పూర్తి చేసుకొని కూసుమంచి మండల కేంద్రంలో తమ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వెలుగు దినపత్రిక విలేఖరి అంతోటి రామును ఇరిగేషన్ శాఖ ఎస్సీ మంగళంపూడి వెంకటేశ్వర్లు ,డిప్యూటీ ఎస్సీ వెంకట్రావు ఆదివారం పరామర్శించారు.వారు త్వరగా కోలుకుని యధావిధిగా తన వృత్తిలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.



## 199ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కామారెడ్డి టౌన్, డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి )

కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు సర్పంచులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పథకం నుండి గాంధీ పేరు తొలగించడం అమానుషం



దేవరుప్పుల, డిసెంబర్ 28 (తెలంగాణ పత్రిక):

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించడం అమానుషమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి దేవ రుప్పుల చౌరస్తా వరకు రాలి నిర్వహించారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును బిజెపి ప్రభుత్వం తొలగించడం అమానుష చర్య అని ఆయన అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడి పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించడం దారుణమని, స్వాతంత్రం వచ్చేంత వరకు తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా అహర్నిశలు పోరాడిన వ్యక్తి ఫోటో తీసేయడం వెనుక బిజెపి ప్రభుత్వం కుట్ర పూరిత రాజకీయం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం ద్వారా ఈ దేశంలో ఎంతోమంది నిరుపేదలు లబ్ధిపొందుతుండగా బిజెపి ప్రభుత్వం అది జీర్ణించుకోలేక పోతుందని మండిపడ్డాడు. కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూతన సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన పీసీసీ అధ్యక్షులు

**-బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు**



కామారెడ్డి టౌన్, డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి నియోజకవర్గం క్యాలెండర్ ను తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గంకు చెందిన టిపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి రూపొందించిన క్యాలెండర్ ను విడుదల చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలనీ టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించారు.రాబోయే మున్సిపల్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించుకోనేలా కృషి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అకాంక్షించారు. నూతన సంవత్సర క్యాలెండర్ లో కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి పనులు పొందుపరచడం సంతోషంగా ఉందని పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా, తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్,శంకర్ రావు, జూలూరి సుధాకర్, తాటి ప్రసాద్, సాయిబాబా, సలీం, గడ్డమీది మహేష్, చాట్ల వంశీ, రంగా రమేష్ గౌడ్, గౌరీ నవీన్,సేవాదళ్ అధ్యక్షులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక


# ఆలయ ఫౌండేషన్ కృత్రిమ కాళ్లు చేతులు ఉచిత శిబిరం

**- 200 మందికి అమర్చిన కృత్రిమ కాళ్లు, చేతులు**

**ఆత్మకూరు: డిసెంబర్ 28, (తెలంగాణ పత్రిక):**

ఆలయ ఫౌండేషన్ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ ట్రస్ట్, హైదరాబాద్ వారి సహకారంతో శని, ఆదివారాలు వరంగల్‌లో కృత్రిమ కాళ్లు చేతుల శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా అనేక మంది వికలాంగులు ఈ శిబిరానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ ట్రస్టు ప్రతినిధి రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చిన వారిని ఆత్మీయంగా స్వాగతించి, ఎలాంటి అసౌకర్యం కలగకుండా సక్రమమైన





నిర్వహణతో రిసీవ్ చేయడం జరుగుతోంది. ప్రతి లబ్ధిదారునికి వ్యక్తిగత శ్రద్ధతో నిపుణుల ద్వారా శరీర కొలతలు తీసుకుని, అదే రోజున ఉచితంగా కృత్రిమ కాళ్లు అమర్చడం ఈ శిబిరంలోని ముఖ్య విశేషం. దీని ద్వారా వారు ఆలస్యం లేకుండా నడకతో పాటు స్వావలంబన వైపు అడుగు వేయగలుగుతున్నారు. మానవత్వం, గౌరవం, సేవా భావనకు నిలువెత్తు నిదర్శనం. ఈ కార్యక్రమం అవసరంలో ఉన్నవారి జీవితాల్లో కొత్త ఆశలను నింపుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు, గుణసాగర్ నాగరాజు, భగవాన్ మహావీర్ సంస్థ ఇంజనీర్స్, టెక్నీషియన్స్, కోటేశ్వర్ రావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాగృతి జిల్లా కమిటీ ఎన్నిక



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )**

పెద్దపల్లి జిల్లా మాదిగ జాగృతి సంఘంని ఆదివారం రోజు ఎన్నుకోవడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎదుళ్ల శంకరయ్యను, ఉపాధ్యక్షుడిగా ఆవునూరి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మాతంగి రేవంత్, కార్యదర్శిలుగా బూడిద మహేందర్, జైకర్ బాబు,దకోశాధికారిగా రమాకాంత్, కమిటీ సభ్యులుగా కాదశి రమేష్, కుక్క అవినాష్, ఆషాడం ముకేశ్, ఆషాడం విక్రమ్, సతీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ గతంలో చేపట్టిన సాంస్కృతిక ఉద్యమాన్ని మళ్లీ పూర్వ వైభవంతో కొనసాగించే దిశగా గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. మాదిగ జాగృతి సంఘంను గ్రామ గ్రామానికి విస్తరించి, బలమైన ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గుర్తించి, ఉద్యోగులు, విద్యావంతులు, యువత, నాయకులను కలిసి రావాలన్నారు. అందరిని సమన్వయం చేసుకుంటూ, సమిష్టిగా పనిచేస్తామన్నారు.

# భక్తులు వెళ్లే‘ రోడ్డు గోస.. తీరేదెన్నడు

**-భిక్కనూరు ఏల్లమ్మ మరియు పేద్దమ్మ ఆలయాల పక్కన తెగిపోయిన రోడ్డు**

**- శ్రీ సిద్ధరామేశ్వర ఆలయానికి వెళ్లే భక్తులకు తప్పని తిప్పలు**

**-అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలి**

**-ఈ దారిన వెళ్లే వివిధ గ్రామాల ప్రజలు ఆందోళన**

**భిక్కనూరు,డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )**

భిక్కనూరు మండల కేంద్రంలో గల శ్రీ సిద్ధరామేశ్వర స్వామి స్వయంభు లింగ మహాక్షేత్రంగా ప్రసిద్ధ గాంచిన పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న దేవాలయంకు వెళ్లే రహదారి మార్గ మధ్యలో గల ఏల్లమ్మ మరియుపెద్దమ్మ ప్రధాన ఆలయాలు కలవు, ఆలయం ముందు ఉన్న రోడ్డు గత వర్షాలకు కొట్టుకుపోయింది, నిత్యం అధిక సంఖ్యలో ఈ రోడ్డు ద్వారా భక్తులు అదే విధంగా గుర్జకుంట, ర్యాగట్లపల్లి, దంతేపల్లి, క్యాట్రాల గ్రామాల ప్రజలు ప్రతినిత్యం ఈ దారి నుండి వెళ్తుంటారు, అంతేకాకుండా ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు రాత్రింబవళ్లు వెళ్తుంటారు, వారి కష్టాలు వర్ణనాతీతంగా మారాయి, మొక్కులు తీర్చుకోవడానికి వచ్చే భక్తులకు రోడ్డు రూపంలో గండం పొంచి ఉంది అని చెప్పొచ్చు, రోజులు గడుస్తున్నా, పాలకులు వచ్చిన ఈ రోడ్డు కష్టాలు మాత్రం తీరడం లేదని స్థానికులు, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఆదివారం వస్తే అల్లాడాల్సిందే, ఏల్లమ్మ మరియు పెద్దమ్మ దేవాలయ వద్ద ప్రతి ఆదివారం, మంగళవారం,శుక్రవారం అధిక సంఖ్యలో భక్తుల వస్తుంటారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా పక్క జిల్లాల నుంచి కూడా వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు.ఆలయానికి పక్కన ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా ధంసమై పాడైపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొంటున్నారు. పెద్ద పెద్ద గుంతల వల్ల ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయపడిన సందర్భాలు ఉన్నాయి. ముఖ్యమైన ఆధ్యాత్మిక మార్గం ఈ రహదారి కేవలం ఏల్లమ్మ గుడికే పరిమితం కాదు. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీసిద్ధరామేశ్వర స్వామి ఆలయానికి వెళ్లాలన్నా ఇదే ప్రధాన మార్గం. నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ దారిలో కనీసం ప్యాచ్ వర్క్ కూడా చేయకపోవడంపై భక్తులు, గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “దేవుడిని దర్శించుకోవాలనే భక్తితో వస్తే, ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే భయాన్ని కలిగిస్తోంది అని తెలిపారు,చిన్న పిల్లలతో వచ్చే కుటుంబాలు గుంతల వల్ల చాలా ఇబ్బంది పడుతున్నాయి.“ ఒక భక్తుడి ఆవేదన చెందారు. అధికారులు స్పందించేది, వెంటనే మరమ్మత్తులు చేయించి భక్తుల అసౌకర్యాలను గుర్తించి సౌకర్యం కల్పించాల్సిందిగా భక్తులు కోరుచున్నారు, ఏప్పుడు వర్షాకాలంలో పడ్డ గుంతలు ఇంకా బాగు చేయకపోవడం బాధాకరం ధూళితో వాహనదారులు ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, తక్షణమే ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని భక్తులు, వివిధ గ్రామాలకు వెళ్లే ప్రజలు స్థానిక ప్రజలు కోరుతున్నారు. రోడ్డు గోస తీరి, ప్రయాణం సుఖమయం అయ్యే రోజు కోసం భక్తులు వేయికళ్లతో ఏదురుచూస్తున్నారు.

# క్రికెట్ టోర్నమెంటులో ప్రధమ బహుమతి ఫోటోగ్రాఫర్లు




**దేవరుప్పుల, డిసెంబర్ 28 (తెలంగాణ పత్రిక):**

జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో దేవరుప్పుల ఫోటోగ్రాఫర్లు విజేతలుగా నిలిచారు. జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్ యూనియన్ కాముని రాము ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా 7 మండలాలు పాల్గొన్నాయి. దేవరుప్పుల టీం ఫైనల్ కు చేరి మొదటి బహుమతి సాధించింది. ఈ సందర్భంగా టోర్నీ కప్ దేవరుప్పుల టీం గెలుచుకున్నారు. గెలుచుకున్న టీం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దేవరుప్పుల మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు ఆధ్వర్యంలో కెప్టెన్ ధరవత్ సుదీర్ నాయక్, టీమ్ మెంబెర్స్ రెడ్డిరాజుల శ్రీకాంత్, అక్కనేపల్లి చారి , గుగులోతు నరేందర్, బషీపాక ఉపేందర్, పన్నీరు శ్రీకాంత్, బానోత్ రాజేందర్, బషీపాక నాగరాజు, అంబాదాసు, ప్రమోద్, సీనియర్ నాయకులు అమృతం ఆంజనేయులు. గుమ్మడవెల్లి సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల వల్ల రైతులకు తీవ్ర నష్టం.. ప్రభుత్వం పునరాలోచన చేయాలి

**-బొంతుపల్లి మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి..**

**వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 28( తెలంగాణ పత్రిక).**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ పాలక వర్గాలు వస్తే రైతులకు సహకారం అంతంత మాత్రమే ఉంటుందని, బొంతుపల్లి సర్పంచ్,మాజీ ఉప సర్పంచ్ లు, వీణవంక పీఏసీ ఎస్ సభ్యులైన, బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డి, నరహరి మల్లారెడ్డి అన్నారు.మార్కెట్ కమిటీల వలె పీఏ సీఎస్ లకు సైతం చేర్మెన్, వైస్ చేర్మెన్, డైరెక్టర్ లను నామినేటెడ్ చేస్తారని గత వారం రోజులుగా వార్తలు వస్తున్నాయని, అలా ఐతే జవాబు దారుతనం ఉండదని, మల్లారెడ్డి అన్నారు.ఈ ఎన్నికలు పార్టీ రహిత గుర్తులతో జరిగే విషయం విధితమే అన్నారు.పాలక వర్గాలు నామినేట్ చేయడం వలన సహాకార సంఘాల్లో తప్పులు, అక్రమాలు జరిగితే బయటకు చెప్పేవారు ఉండరని, అందులో అధికార పార్టీ వారే ఉండడం



వలన పనిచేసే ఉగ్యోగులు సతమతం అవుతారని అన్నారు. సంఘ సభ్యులచే డైరెక్టర్లను ఏన్ను కోబడితే,వారికి నచ్చిన వారిని ఎన్నుకుంటారని, నామినేటెడ్ ఐతే అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి సేవచేసే వారికీ పదవులిస్తారని ఇక్కడ కావలిసింది పార్టీకి సేవ చేసే వారు కాదు, రైతులకు సేవచేసే వారు కావాలన్నారు.అందరు అధికార పార్టీ వారైతే జవాబుదారి తనం కొరవడుతుందని, అందువల్ల ప్రభుత్వం పునరాలోచన చేయాలని బావు సంపత్, జితేందర్ రెడ్డి అన్నారు.

# 114 మందికి కంటి శుక్లాల శస్త్ర చికిత్స విజయవంతం.

**-సుంకిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.**



**తెలంగాణ (కల్వకుర్తి ప్రతినిధి) మాడుగుల మండలం.**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండల కేంద్రంలో గత ఎనిమిది రోజుల నుండి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం వాసవి ఫంక్షన్ హాల్ లో కొనసాగుతుంది.ఈ శిబిరానికి ఈరోజు వరకు 5,200 మంది హాజరు కాగా 3,300 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా 2,247 మందికి ఉచిత కంటి అద్దాల ను పంపిణీ చేశారు 178 మంది కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక చేయగా ఎనిమిదో రోజు ఆదివారం రోజు వరకు 114 మందికి కంటి శుక్లాల శస్త్ర చికిత్స చేసినట్టు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. చెన్నై శంకర నేత్రాలయ వైద్యులచే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కల గుర్తు నియోజకవర్గ ప్రజలకు తన సొంత డబ్బులతో ఇప్పటికి కల్వకుర్తి,ఆమనగల్, వెల్దండ మండలాలతో పాటు ప్రస్తుతం మాడుగుల మండల కేంద్రంలో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ మాడుగుల మండలం ఇన్చార్జి సూదిని జైపాల్ రెడ్డి కొటేషన్ సభ్యులు రఘు, శ్రీపతి, శేఖర్, నాగిళ్ళ శివ,ఏర్కలి శివ, శ్రీను, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# భిక్కనూరు శ్రీ సరస్వతీ శిశు మందిర్ పునఃప్రారంభం:మళ్ళీ వికసించనున్న సంస్కార సాంప్రదాయ నిలయం

**భిక్కనూరు,డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )**

భిక్కనూరు మండల కేంద్రంలో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం ఒకప్పుడు క్రమశిక్షణకు మారుపేరుగా, సంస్కారానికి నిలయంగా వెలుగొందిన భిక్కనూరు శ్రీసరస్వతీ శిశు మందిర్ పాఠశాల మళ్ళీ పున ప్రారంభం అవుతున్న వేళ స్థానికుల్లో హర్షాతిరేకాలను నింపుతోంది,విద్యాబుద్ధులతో పాటు విలువలను నేర్పిన వేల మండలానికి, గ్రామానికి కొత్త కళను తెచ్చిపెట్టింది,

**అక్షర రూపంలో సంస్కారం**

భిక్కనూరు శిశు మందిర్ అంటే కేవలం పాఠాలు చెప్పే బడి మాత్రమే కాదు, అది ఒక సంస్కార నిలయం,ఉదయం ప్రార్థనలో వినిపించే శ్లోకాలు, క్రమశిక్షణతో కూడిన నడక, మాతృభాషపై మమకారం ఇక్కడ చదువుకున్న విద్యార్థుల్లో స్పష్టంగా కనిపిస్తాయి. ఎందరో మేధావులను క్రమశిక్షణ కలిగిన పౌరులను తీర్చిదిద్దిన ఘనత ఈ పాఠశాలకు సొంతం, పూర్వ వైభవం.. అద్భుత జ్ఞాపకం ఒకప్పుడు ఈ పాఠశాలలో ప్రవేశం దొరకడమే చాల గొప్పగా భావించేవారు,

**గురు-శిష్య సంబంధం:**

ఉపాధ్యాయులను ‘ఆచార్యులు‘గా పిలుస్తూ, వారి మార్గనిర్దేశంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేవారు, పుస్తకాల్లోని జ్ఞానంతో పాటు భారతీయ సంస్కృతి, దేశభక్తిని నూరిపోయడంలో ఈ పాఠశాల అగ్రగామి అని చెప్పొచ్చు, ఆటపాటలు,యోగా,భజనలతో కూడిన విద్యార్థిని,విద్యార్థుల శారీరక,మానసిక వికాసానికి పెద్దపీట వేసేవారు, లిమండల,గ్రామస్తుల్లో ఆనందం మధ్యలో కొన్ని కారణాల వల్ల పాఠశాల మూతపడటంతో మండల,గ్రామస్తులు ఎంతో గాను ఆవేదన చెందారు,ఇప్పుడు మళ్ళీ అదే ప్రాంగణంలో పూర్వవైభంతో “ఓంకార“నాదం ప్రతిధ్వనించబోతుండటం పట్ల పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మళ్ళీ తమ పిల్లలకు స్వచ్ఛమైన,విలువలతో కూడిన విద్యను అందుతుందని వారు ఆశిస్తున్నారు, “మా చిన్నప్పుడు నేర్చుకున్న సాంప్రదాయ సంస్కారం ఇప్పటికీ మమ్మల్ని నడిపిస్తోంది,మళ్ళీ మా ఊరి శిశు మందిర్ తెరుచుకోవడం మాకు పండుగ లాంటి వార్త.“ - ఒక పూర్వ విద్యార్థి ఆనందం వ్యక్తం చేసారు, సరికొత్త ఆశయలతో ముందడుగు వేస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక విద్యను జోడిస్తూనే,పురాతన సంప్రదాయాలను కాపాడుకుంటూ ఈ పాఠశాల ముందుకు సాగాలని భిక్కనూరు మండల ప్రజలు, గ్రామస్తులు కోరుకుంటున్నారు, భిక్కనూరు విద్యారంగంలో శిశు మందిర్ మళ్ళీ తనదేనాముద్ర వేయడం ఖాయంగా కనిపిస్తోంది అని సారస్వత వెలుగులు మళ్ళీ భిక్కనూరులో ప్రసరించాలని మండల గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# బాధితుల పక్షాన నిలబడటమే మాధవ రావు జీవన శైలి

**-నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ కృష్ణ దేవరావు**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 28, తెలంగాణ పత్రిక

సమాజంలో ప్రజలు ఎక్కడ అణిచివేతకు గురవుతారో ఆ బాధితుల పక్షాన నిలబడి పోరాటమే గొర్రెపాటి మాధవరావు దినచర్యగా, జీవన శైలిగా మారిందని నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ కృష్ణ దేవరావు అన్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్టలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభలో స్మారకోపన్యాసం చేయడానికి వచ్చిన ముఖ్య అతిథి శ్రీకృష్ణ దేవరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1972 బి 73 కాలం నుండి పౌరహక్కుల సంఘాలు, మానవ హక్కుల సంఘాలు చట్టాల అమలు ఉల్లంఘలనపై పోరాటాలు చేయడం వల్లనే కొన్ని హక్కులు రక్షించబడ్డాయని, వేలాది మంది బాధితులకు న్యాయం జరిగింది అంటే అది హక్కుల సంఘాల వల్లనే అన్నారు. మరణ శిక్షలు నిలిచిపోయాయి అంటే కేవలం పౌరహక్కుల ఉద్యమాలు చట్టాన్ని అమలు చేయమని కోరడమే అన్నారు. ఒక కన్నాభిరామ్, ఒక బాలగోపాల్ లా మాధవరావు చరిత్రలో నిలిచిపోయారని అంతటి అసాధారణ వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి మాధవరావు నే అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాల్లో చాలా మార్పులు వస్తున్నాయని, న్యాయవాదులు, యువత చట్టాలను నిరంతరం అధ్యయనం చేయటం, తెలుసుకోవడం చేయాలన్నారు. భారత రాజ్యాంగంలోని ప్రవేశికలో పొందుపర్చిన 85 పదాలు చాలా విలువైనవి అని, అవి చదవాలి వాటిని అమలు చేయించడానికి యువత చైతన్యం కావాలన్నారు. 1973 నుండి ఇప్పటి వరకు సమాజం పట్ల, ప్రజల పట్ల బాధ్యత కల్గిన ఎంతో మంది న్యాయ మూర్తులు, న్యాయ నిపుణులు తాము పనిచేస్తున్న పరిధిలోనే ఎన్నో ప్రజా అనుకూల రిపోర్టులు, తీర్పులు ఇచ్చి ప్రజలకు న్యాయం చేసిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. భారత రాజ్యాంగంను సహజ సిద్ధంగా అమలు





చేస్తే, చట్టాలను సక్రమంగా అమలు చేస్తే ఏ లాకప్ డెత్ జరగదని అన్నారు. మరో వక్త తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ఎం రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రధాన కోర్టులలో తీర్పులు పరిశీలిస్తే బాధిత పక్షానికి అనుకూలంగా ఉండాల్సిన తీర్పులు వాటికి భిన్నంగా తీర్పులు రావడం అంటే న్యాయవ్యవస్థలో ప్రమాద గంటికలు మోగుతున్నాయా అని భయపడాల్సి వస్తుందని అన్నారు. ఉన్నావ్ కేసు గాని, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో దొరికిన నోట్ల కట్టల విషయంలో గాని, రంజన్ గొగోయ్ కేసులో తానే బెంజ్ మీద కూర్చుని తీర్పు రాసుకోవడం అంటే న్యాయవ్యవస్థ ఎటు పోతుంది అని అన్నారు. దేశంలో కొంతమంది రాజకీయ నాయకులు బ్లా రికార్డ్స్ వల్లనే వీటన్నిటికీ కారణం అని విమర్శించారు. మొన్న ఈమధ్య జరిగిన ఆరవాలి హిల్స్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా మనం గమనించవచ్చు కేవలం కార్పొరేట్ మైనింగ్ కోసమే తీర్పులు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. మాధవరావు లాంటి గొప్ప మనిషి న్యాయవాద వృత్తిని ఉపాధి వృత్తిలా భావించక సమాజంలో ఉన్నటువంటి వ్యత్యాసాలు, అసమానతలు పోవాలని, హక్కుల న్యాయవాదిగా ఉంటూ ప్రజలు, అటు కోర్టులో ఇటు బయట సమాజంలో తన పాత్ర ఎనలేనిదని అన్నారు. అలాంటి వ్యక్తి గొప్పతనాన్ని, స్ఫూర్తిని నేటితరం గుర్తు చేసుకుంటూనే, గళం ఎత్తంది ఏ మార్పు సమాజంలో సాధ్యం కాదు. కావున నేటి యువత గళమెత్తలని అన్నారు. మరో వక్త జంపాల చంద్ర శేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టీ ఆకుల పాపయ్య మాట్లాడుతూ దేశంలో ప్రజలకు కావలసిన మౌలిక సమస్యల మీద, మౌలిక వసతుల మీద మాట్లాడిన ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వానికి అర్బన్ నక్సలైట్ గా కనిపిస్తున్నారని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోగా ఇలాంటి మాటలతో కాలం గడుపుతున్నారని దుయ్యబట్టారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ బాగా లేక భారతదేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వలసలు వెళ్తున్న ప్రజలు చాలా పెరిగారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు కేవలం కొద్ది మంది కార్పొరేట్ వ్యక్తుల కోసమే అవి పని చేస్తున్నాయని విమర్శించారు. వారికి అనుకూలంగానే చట్టాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలను బిచ్చగల్లుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే మాధవన్నకు నిజమైన నివాళి అన్నారు. ఈ సభలో లినిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిళ్ల సాయి రెడ్డి ఏపీ సి ఎల్ సి రాష్ట్ర నాయకులు వి సంఘం లో ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్ జీవన్ కుమార్ వహించారు. వేదికపై మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం గంగులు , గొంట్యాల రమేష్ , జీవిత సహోచారి మీన సహోని , కూతురు ఆదిత్య మధుమిత్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు భుజంగరావు,తిరుపతయ్య, రాష్ట్ర నాయకులు సల్పల రమేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు పిట్ల సరిత, కోశాధికారి ఆకుల సత్యనారాయణ, రామాగౌడ్, ప్రజా సంఘాల నాయకులు , వివిధ వామపక్ష పార్టీల నాయకులు , అల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ,న్యాయవాదులుకుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# మృతుడు కుటుంబానికి అండగా నిలిచిన దామాల రవి

తెలంగాణ పత్రిక డిసెంబర్ 28 ఉమ్మడి ఖమ్మం బ్యూరో

ఖమ్మం పట్టణ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం బొడ్డు వెంకన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న పాలేరు మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అభిమాని మరియు బెల్లం వేణు అనుచరుడు 59వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దామాల రవి వారి కుటుంబాన్ని పరామ్మించి. కార్యక్రమానికి ఆర్థిక సహాయం రూ 5 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. దామాల రవి వారి కుటుంబాన్నీ ఓదార్చి, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎల్లవేళలా మీ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ మరియు నేను అండగా ఉంటానని, ఏ ఆపద



వచ్చిన ఆదుకుంటామని వారికి ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో 59 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లూరి మధుబాబు, అనబత్తుల వెంకటేశ్వర్లు, మద్దెల ఉపేందర్, నాగటి బిక్షం వెంపటి సంతోష్ బత్తుల రవి, మరపాక కరుణాకర్, కొట్టే పాపారావు, జాల కోటయ్య, బత్తుల వెంకన్న,బత్తుల యేసు,తమిశెట్టి గోపి,నాగంటి గురుమూర్తి, షేక్ నాగులమీరా, పసుపులేటి కృష్ణ, మద్దెల ఉదయ్, చిటిక వినయ్, షేక్ అంజాద్, మట్టపల్లి ఉదయ్,వెలుపుల మల్లి కార్జున్ పెంద్రా ప్రసాద్,బండి కార్తీక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# శిలాపలకాలు ఫుల్. అభివృద్ధి నిల్

**ఎన్నికలకే శిలాపలకాలు.. పనులకు నో ఫండ్స్..**
**నిధులు లేని శిలాపలకాలతో ప్రజలను మోసం..**
**చేస్తున్న పాలకులు. బొబ్బ నవత రెడ్డి..**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 28,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గత రెండేళ్లుగా నిధులు లేక పనులు జరగకపోయినా, కేవలం ఎన్నికల కోసమే శిలాపలకాలు ఏర్పాటు చేసి ప్రజలను వెక్కిరిస్తున్నారని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఏర్పాటు చేసిన శిలాపలకాలకు ఇప్పటికీ దిక్కు దివాణం లేదని, ఒక్క పని కూడా పూర్తి కాలేదన్నారు. ఇప్పుడు



జిహెచ్ఎంసి కార్పొరేటర్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మళ్లీ కొత్త శిలాపలకాల నాటకం మొదలైందని మండిపడ్డారు. జిహెచ్ఎంసిలో నిధులు నిలిచిపోయినా, నియోజకవర్గం మొత్తం శిలాపలకాలతో నిండిపోయిందని ఎద్దేవా చేశారు. “అభివృద్ధి కోసమే పార్టీ మారాను” అని చెప్పిన ఎమ్మెల్యే, మరి ఇప్పటివరకు ఎందుకు పనులు చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శంకర్ నగర్ కాలనీలో రెండేళ్ల క్రితం పెద్ద అక్షరాలతో ఏర్పాటు చేసిన శిలాపలకం ఇప్పటికీ పనులు లేక ప్రజలను వెక్కిరిస్తోందని, అదే కాలనీలో నిన్న మరో కొత్త శిలాపలకాన్ని ఏర్పాటు చేయడం దారుణమన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అంతటా వందల సంఖ్యలో ఇలాంటి శిలాపలకాలు కనిపిస్తున్నాయని, పనులు చేయకుండా కేవలం ఓట్ల కోసం శిలాపలకాలు పెట్టి ప్రజలను మోసం చేయడం పాలకుల వైఖరికి నిదర్శనమని బొబ్బ నవత రెడ్డి ఆరోపించారు..

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దేవరుప్పుల, డిసెంబర్ 28 (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం శ్రేణులు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ అని, స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించిన పార్టీ కాంగ్రెస్ అని,



పార్టీని మరింత బలోపేతం చేసేలా నాయకులు,కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలన్నారు. దేశంలో ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాయన్నారు. కార్యక్రమంలో విజయ డైరీ జిల్లా ఛైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్, జిల్లా నాయకుడు తోటకూరి పాండుకృష్ణ, ఆయా గ్రామాల నూతన సర్పంచ్ లు, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, మండల, గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్ జి పేరుతో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలి.

**-వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు సంఘం**



కోదాడ : డిసెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్ జి పేరుతో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని కోదాడలో వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో రంగా థియేటర్ చౌరస్తాలో నిరసన తెలియజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం. ముత్యాలు, వి.రాముడు, వీరయ్య, రామారావు, తిరపయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, జానీ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కృషి చేయాలి.

**-నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ అజీమ్**



కోదాడ: డిసెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణం లోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ వెలిమినేటి సురేష్, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొమ్ము జోహార్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ప్రధాన పాత్రను పోషించాలని, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే ఎన్నికల విజయాలకు పునాది అని, కోదాడ నియోజకవర్గంలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఉత్తమ్, పద్మావతి రెడ్డి తోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్, మునగాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, మరియు చిలుకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మీనారాయణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**-ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే జారె**



తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 28

కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులతో కలిసి పార్టీ జెండాను ఎగరేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పని చేస్తోందని రైతులు కూలీలు మహిళలు యువతకు మేలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలు అమలు చేస్తోందన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ఉండాలంటే ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పార్టీ చేసిన మంచి పనులు చెప్పాలని కోరారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



# ఏఎస్ఐ రాములు కు పదవీ విరమణ ఘన సన్మాన కార్యక్రమం



నేరేడుచర్ల, డిసెంబర్ 28లితెలంగాణ పత్రిక

అంకిత భావం, క్రమశిక్షణతో రాములు 41 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించటం పోలీస్ శాఖకు గర్వకారణమని కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఆదివారం పదవీ విరమణ చేసిన రాములు దంపతులను శాలువాతో సత్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగంలో రాజకీయ ఒత్తిళ్లు, పనిభారాన్ని తట్టుకొని ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన రాములును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో రాములుకు సహకరించిన కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నేరేడుచర్ల ఎస్సై రవీందర్ మాట్లాడుతూ ఏఎస్ఐ రాములు నుండి, క్రమశిక్షణ, సమయ పాలన, ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నానని అన్నారు. సన్మానం పొందిన ఏఎస్ ఐ రాములు మాట్లాడుతూ సొంత నిర్ణయాలు లేకుండా ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీస్ శాఖలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు. ఫిర్యాదులు చేయటానికి స్టేషనుకు వచ్చిన వ్యక్తులతో మర్యాదగా మాట్లాడి గౌరవించాలన్నారు. అప్పుడే గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాములు కుటుంబ సభ్యులు, పాలకవీడు ఎస్సై కోటేష్, గరిడేపల్లి ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్వారిగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో రూ.50 వేలతో గ్రంథాలయ వసతుల ఏర్పాటు

-మెచ్చు వెంకటేశ్వర్లు విజయరాణి దంపతుల సేవాభావానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రశంసలు



తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 28

దమ్మపేట మండలం పట్వారిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్థానిక ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మెచ్చు వెంకటేశ్వర్లు, విజయరాణి దంపతులు తమ కుమార్తె మెచ్చు తేజస్విని జ్ఞాపకార్థంగా పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు కోసం సేవా కార్యక్రమాన్ని చేపట్టి తమ సొంత ఆర్థిక ఖర్చులతో సుమారు రూ.50 వేల విలువైన గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలు అలమారలు కూర్చునే వసతులు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రత్యేక గదిలో గ్రంథాలయాన్ని రూపొందించారు ఈ గ్రంథాలయ ప్రారంభ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ తమ వ్యక్తిగత బాధను సేవగా మార్చి విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమం చేయడం నిజంగా అభినందనీయమని ఇది ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు మెచ్చు వెంకటేశ్వర్లు విజయరాణి దంపతుల సేవాభావాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ ఈ గ్రంథాలయాన్ని పాఠశాల విద్యార్థులకు అంకితం చేశారు పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు మంచి విజ్ఞానం సంపాదించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ ఎంఈఓ కీసరి లక్ష్మీ దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి స్థానిక సర్పంచ్ కూరం అర్జున్ రావు ఉపసర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీలోకి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్ చేరిక.. మదీనాగూడ డివిజన్‌లో బీజేపీకి బలం..

-అభివృద్ధి లక్ష్యంగా బీజేపీలో చేరిన దేవేందర్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 28,(తెలంగాణ పత్రిక)





మదీనాగూడ డివిజన్ ఆర్టీసీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్ దేవేందర్‌కు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి లక్ష్యంగా, పారదర్శక పాలనతో ప్రజాకేంద్రిత విధానాలతో ముందుకు సాగుతున్న బీజేపీపై విశ్వాసంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు దేవేందర్ తెలిపారు. పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో తన వంతు నిబద్ధతతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలతో పార్టీ నాయకులకు ఉన్న బలమైన అనుబంధమే పలువురు నాయకులు బీజేపీ వైపు ఆకర్షితులవడానికి కారణమవుతోందని దేవేందర్ అన్నారు. ఈ చేరికతో మదీనాగూడ డివిజన్‌లో బీజేపీ మరింత బలపడుతుందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కౌన్సిలర్ రమణయ్య, సత్యనారాయణ రాజు, పాలెం శ్రీనివాస్, నరసింహ, రాజు యాదవ్, శేఖర్ వెంకటేష్, రామ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, వినయ్, నాగేష్, నరసింహ ముదిరాజ్, శ్రీకాంత్, రామచందర్ తదితరులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు..

# ఐక్య పోరాటాల సారధి సీఐటీయూ : జిల్లా కోశాధికారి కే. రాజయ్య

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక




ఐక్య పోరాటాలకు సారథిగా సీఐటీయూ నిరంతరం కార్మిక వర్గం తరపున పోరాడుతోందని సీఐటీయూ జిల్లా కోశాధికారి కే. రాజయ్య అన్నారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక భవన్‌లో నిర్వహించిన సీఐటీయూ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను కార్మిక వర్గం ముందుండి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనవరి 4వ తేదీన లక్షలాది మంది పాల్గొనే భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభలో కార్మికులంతా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై సీఐటీయూ నిరంతర పోరాటాలు చేస్తోందని, సంఘటితఅసంఘటిత రంగాలన్నింటి కార్మికుల సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం సీఐటీయూ అని పేర్కొన్నారు. కార్మికుల ఐక్యతను సాధించడం సీఐటీయూకే సాధ్యమవుతుందని, అందుకే ఐక్య పోరాటాల సారధిగా సీఐటీయూ నిలుస్తోందన్నారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, కార్మిక వ్యతిరేక లేబర్ కోడులు, ధరల పెరుగుదల, అవినీతి వంటి అంశాలపై సీఐటీయూ ప్రజా ఉద్యమాలు చేపడుతోందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ జెండా ముందుండి నడుస్తోందన్నారు. ఈ సమావేశంలో శేషగిరి, త్రిమూర్తులు, జయకుమార్, చంద్రకిరణ్ సింగ్, శ్రీనివాసు, నారాయణ, రాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా నుండి ప్రభుత్వ భూములను కాపాడండి

-ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎంపీ పటేల్ గూడ గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక):-





నిత్యం కబ్జాకు గురవుతున్న జంగం కుంటను కాపాడాలంటూ ఎంపీ పటేల్ గూడ గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, మంగళపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 96 లో జంగం కుంట చెరువు ఉంది. జావీద్ అనే ముస్లిం వ్యక్తి ఈ జంగం కుంట చెరువును రోజు కొంచెం కొంచెం చదును చేస్తూ, చెరువు కట్టను ధ్వంసం చేసి, చెరువులో మట్టిని పోస్తున్నారని తెలిసి శనివారం చదును చేసే సమయంలో ఎంపీ పటేల్ గూడ ప్రజలు అడ్డుకోవడంతో అక్కడి నుండి వెను తిరిగి పోయారు. గతంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ప్రభుత్వ భూమిగా గుర్తించి ఏర్పాటు చేసిన బోర్డులను సైతం ఏమాత్రం లెక్క చేయకుండా తొలగించి చదును చేయడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ గుండ్ల నరసింహ మాట్లాడుతూ....మంగళ్ పల్లి సర్వేనెంబర్ 96 లో 4 ఎకరాల 34 గుంటలు జంగం కుంట చెరువు ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉందని, అలాగే పక్కనే ఉన్నా, సర్వేనెంబర్ 84 లో 35 గుంటల ప్రభుత్వం భూమి ఉందని ప్రభుత్వం గుర్తించి గతంలో బోర్డులు పాతింది అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేసిన ఏమాత్రం లెక్కచేయకుండా ముస్లిం వ్యక్తులు ఈ భూమి తమదని గుట్టుచప్పుడుగా చదును చేసి చెరువును కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని, కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని జంగం కుంట చెరువును కబ్జా కోరల్లో నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెరువు కట్టను ముస్లిం వ్యక్తి వచ్చి కట్టను జేసీబితో తొలగిస్తున్నాడు అని శనివారం మధ్యాహ్నం మాకు తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి మున్సిపల్ అధికారులకు తెలుపగా ఒక వార్డ్ బాయ్ వచ్చి అతను మేము అందరం కలిసి చెరువులు కబ్జా నుండి రక్షించడం జరిగిందని ఈ చెరువును, చెరువుకు వచ్చే కాలువను కబ్జా కోరల నుండి కాపాడాలని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ సిపిఎం నాయకులు తులసిగారి నరసింహ, తులసిగారి అశోక్, కళ్లెం సాయి గౌడ్, పట్నం శివయ్య, తులసిగారి జగన్, సాయిగూడెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

## --పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ డిసెంబర్28 (తెలంగాణ పత్రిక)



భారతదేశ ప్రజలకు అండగా 140 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, పార్టీ ఇతర నాయకులతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు జరిగాయని ఆనాడు గాంధీ నేతృత్వంలో స్వతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ భారత ప్రధాన మంత్రులు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వివరించారు. దేశంలో గరీబీ హటావో, బ్యాంకుల జాతీయ కరణ, ఉపాధి హామీ పథకం వంటివి అనేక పథకాలు అమలు చేశారని అన్నారు. గ్రామంలోని ప్రతి పేద ఇంటికి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు తీసుకెళ్లాయన్నారు. పదేళ్ల బిజెపి పాలనలో కులాలు, మతాలు ప్రాతిపదికన పాలన సాగిస్తోందని విమర్శించారు. పేద ప్రజల ఉపాధి కోసం ప్రారంభించిన పథకాలకు మహాత్మా గాంధీ పేరును తొలగిస్తోందన్నారు. పేరు తొలగించినంతమాత్రాన ప్రజల నుంచి గాంధీని దూరం చేయలేరని స్పష్టం చేశారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్న విషయాన్ని మరువరాదన్నారు. ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా వారికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనలు, సలహాలతో రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా పేద ప్రజలకు అండగా ఉండి వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని వివరించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# భార్య సర్పంచ్ అయితే.. భర్తల పెత్తనం దేనికి?








**-ఈసారి నుంచైనా పతి పంథా మారుతుందా? అధికారం మహిళా నేతల చేతుల్లోనే ఉంటుందా? మళ్లీ.. ఊళ్లలో పరోక్షంగా భర్తలే అన్నీ తామై వ్యవహరిస్తారా?**

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,28 (తెలంగాణ పత్రిక):

గ్రామ పంచాయతీల్లో మహిళా రిజర్వేషన్ల వల్ల మహిళలు సర్పంచ్‌లుగా గెలుస్తున్నా, క్షేత్రస్థాయిలో వారి భర్తల ఆధిపత్యం కొనసాగడం ఓ సామాజిక సవాల్‌గా మారింది. ఇకనైనా ఈ పరిస్థితి మారుతుందా? లేదా? ప్రభుత్వాలు ఇప్పుడు సర్పంచ్ పతి సంస్కృతిపై సీరియస్‌గా ఉన్నాయి. అధికారిక సమావేశాలకు వారికి బదులుగా భర్తలు హాజరైతే.. వారిపై చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే.. ఎంతమంది భర్తలు ఈ నిబంధనలను పాటిస్తారనేదే పెద్ద ప్రశ్న. చెక్ పవర్ మహిళా సర్పంచ్‌లకే ఉంటుంది. సంతకం పెట్టే అధికారం వారిదే కాబట్టి, పరిపాలనపై నియంత్రణ వారిదే ఉంటుందా? అనే చర్చ జరుగుతోంది. ఎందుకంటే.. మహిళలు సర్పంచ్‌లుగా గెలిచిన గ్రామాల్లో.. వారి భర్తలే తామే అన్నీ ముందుండి నడిపించాలని చూస్తుంటారు. ఎన్నికల ఖర్చు అంతా భర్తలే భరించడం వల్ల, గెలిచిన తర్వాత అధికారం తమదే అన్న ధీమా వారిలో ఉంటోంది. కానీ.. అధికారికంగా, ప్రజలు ఎన్నుకున్నది మహిళలనే. కాబట్టి.. అధికారం కూడా వారి దగ్గరే ఉండాలనే డిమాండ్ వినిపిస్తోంది. పోలీస్ స్టేషన్లు, మండల ఆఫీసుల చుట్టూ తిరగడం మహిళలకు ఇబ్బందిగా ఉంటుందనే నెపంతో భర్తలు ఆ బాధ్యతలను తీసుకుంటున్నారు. దీనివల్ల తెలియకుండానే పవర్ భర్తల చేతుల్లోకి వెళ్తోంది. కానీ.. ఈ కార్యకలాపాల్లో వారిని కూడా భాగస్వామ్యం చేయాలనే వాదనలు వినిపిస్తున్నాయ్. ప్రజలు కూడా సర్పంచ్‌ను కాకుండా ఆమె భర్తను సంప్రదిస్తే.. ఈ పతి సంస్కృతి ఇలాగే కొనసాగుతుంది. అందువల్ల పరిస్థితుల్లో మార్పు రావాలి. భర్తలు సహాయకులుగా ఉండి, నిర్ణయాధికారం మహిళలకే వదిలేసినప్పుడే.. అసలైన మహిళా సాధికారత సాధ్యమవుతుంది.

# సమాజం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన యోధుడు ఓంకార్

కామారెడ్డి, డిసెంబర్ 28, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ప్రజల పక్షపాతి సమాజం కోసం పోరాడైనటువంటి యోధులు కామ్రేడ్ ఓంకార్ అనే ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వనం సుధాకర్ అన్నారు ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా ఓంకార్ గారి శతజయంతి వరచవల్లో పాల్గొన్న సుధాకర్ మాట్లాడుతూ ధరలకు నైజం నవాబులకు వ్యతిరేకంగా మహోన్నతమైన పోరాటం సాగించిన వారిలో ఓంకార్ ముందు వరుసలో ఉంది వేలాది ఎకరాలు ప్రజలకు పంచారని అనేక కుటుంబాలు ఆయన ద్వారా లబ్ధి పొంది ఈరోజు అనేక



బస్సులుగా మారాయని అన్నారు ఓంకార్ పేరు చెప్తే కానీ పని అను అంటూ ఏదీ ఉండదు అసెంబ్లీలో టైగర్ అనే బిరుదు రావడం అనేది జరిగింది ఐదు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ ఓంకార్ గారు అనేకసార్లు రౌడీ మూకలచే కాల్పులకు కూడా గురి కావడం జరిగిందని ఆయన ప్రాణాలకు తెగించి వాటి బలోపేతం కోసం పనిచేశారని ఆయన అన్నారు శతజయంతి వారు చలో సందర్భంగా సంవత్సరం పాటు కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు ఇప్పటి తరం నాయకులు అనే అడుగుజాడల్లో నడిచి వాటిని బలపేతం తీశావా ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కార్యదర్శి జబ్బర్ నిజాంబాద్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజశేఖర్ తోపాటు ఉమ్మడిఉమ్మడి జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధంకండి

**-బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్**

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ డిసెంబర్ 28 (తెలంగాణ పత్రిక ):-

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ న్యాయ విద్య ఎల్.ఎల్.బి పట్టా పొందిన సందర్భంగా రాష్ట అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ ని స్థానిక నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఇబ్రామ్ శేఖర్ మాట్లాడుతూ న్యాయ విద్య అనేది ఉన్నతమైన విద్య అని బాబా సాహెబ్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని న్యాయ కోవిదులుగా



పనిచేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో 300 డివిజన్ లలో బహుజన సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని మీ పరిధిలో ఉన్న అన్ని డివిజన్ లలో పోటీ కి సిద్ధంగా ఉండాలని అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు, ఉపాధ్యక్షులు లపంగి రాజు, ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు, కార్యదర్శి అడ్వకేట్ నెమలి సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ ఏర్పుల రవి కుమార్, మాజీ ఉపాధ్యక్షులు మేతరి కుమార్, మాజీ కార్యదర్శి జంతుక సైదులు, కోహెడ వార్డు అధ్యక్షులు శీలం అంగద్ కుమార్, మునుగనూరు వార్డు అధ్యక్షులు అల్వాల జాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి రెండో వారంలోదోమకొండఊర పండుగ నిర్వహణ

**-దోమకొండ నూతన సర్పంచ్ ఐరన్ నరసయ్య**

కామారెడ్డి,డిసెంబర్28,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఫిబ్రవరి రెండవ వారంలో కామారెడ్డి జిల్లా దోమకొండ ఊర పండుగను ఘనంగా నిర్వహించాలని సార్వజనిక మండలి నిర్ణయించింది. గ్రామ సర్పంచ్ అయిరేని నర్సయ్య ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీ చాముండేశ్వరి మందిరంలో జరిగిన సకల జనుల కుల సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. ఇందు కోసం అయ్యే ఖర్చును సర్పంచ్, గ్రామ కుల సంఘాలు సమానంగా భరించేందుకు తీర్మానించారు. ఊర పండుగ ఊరందరు కలిసి జరుకునే వేడుక. గ్రామ దేవతలను పూజించి వారి ఆశీర్వాదంతో అందరూ సుఖ సంతోషాలతో వెల్లివిరియలని కోరుకునే ఈ పండగ ప్రాధాన్యత. గ్రామానికి అరిష్టాలు తొలిగి మేలు జరగాలని కోరుకుంటూ ఈ




ఉత్సవాన్ని ఐదురోజులు ఘనంగా నిర్వహిస్తారు. దీనిలో జాతరలు, ఊరేగింపులు గ్రామ దేవతలకు నివేదనలు ఉంటాయి. పోతురాజు వేషాలుంటాయి. సామూహిక భక్తి ఐక్యతకు ఇది ప్రతీకగా నిలుస్తుంది. గ్రామదేవతలైన పోచమ్మ, నల్ల పోచమ్మ, పోలేరమ్మమైసమ్మ, సారలమ్మ, ఊరడమ్మ. తదితర దేవతలను తమ తమ సంస్కృతి మేరకు ఆరాధిస్తారు. గ్రామ శ్రేయస్సును ఏక కంఠంతో కోరుకుంటారు. పచ్చదనం, పంటలు బాగా పండి ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కోరుతారు. నిర్వహణ బాధ్యతలను గ్రామస్తులందరూ తీసుకుంటారు. ఇది గ్రామస్తులందరినీ ఏకం చేస్తుంది. ఊరేగింపులు, కొలువులు, పోతురాజు వేషాలు, బోనాలు వంటివి ఈ సందర్భంలో ముఖ్యమైన అంశాలు. ఇది కేవలం పూజ మాత్రమే కాదు. గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. సామాజిక సంవాదాలను బలోపేతం చేసేదని ప్రముఖ సామాజిక జానపద సంస్కృతీ పరిశోధకులు, గ్రామ పురోహితులు ఎస్.వెంకటేశ్వర శర్మ తెలిపారు. దోమకొండ గ్రామ సంస్కృతిశ్రీ సంప్రదాయాలను నేటితరానికి తెలిపేందుకు ఉపకరిస్తుందని అన్నారు.

## ప్రపంచంతో సంబంధం లేకుండా ప్రకృతిని నమ్ముకున్న కొమురం భీం ఆసిఫాబాద్ అడవి బిడ్డలకు అండగా

కామారెడ్డి, డిసెంబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మనం గత ఆరు సంవత్సరాలుగా ప్రతి చలికాలంలో ఆదివాసి బిడ్డలకు మన వంతు సహాయంగా బ్లాంకెట్స్ ఇస్తున్న విషయం మీకు తెలిసిందే పోయిన వారం (20/12) నల్లమల్ల రిజర్వ్ ఫారెస్ట్, ఈవారం కొమరం భీం ఆసిఫాబాద్ అటవీ ప్రాంతంలో ఉన్న ఆదివాసులకు చలికి తట్టుకోవడానికి బ్లాంకెట్స్ పంచడం జరిగింది. మనం ఒక్కసారి మనసులో అనుకుంటే ఒక మంచి పనికి పంచభూతాలు సహకరిస్తాయి అనడానికి ఇది ఒక మంచి ఉదాహరణ. దాదాపుగా మేము మూడు కొండలను ఎక్కుతూ దిగుతూ కొన్నిచోట్ల ప్రమాదాలను తప్పించుకుంటూ వారికి సహాయం చేసే ఆలోచనను, శక్తిని ఇచ్చిన తల్లిదండ్రులకు, గురువులకు, భగవంతునికి కుటుంబసభ్యుల కు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భాష బోయిన భాస్కర్.



కోదాడ : డిసెంబర్ 28(తెలంగాణ పత్రిక)

కోదాడ మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన భాష బోయిన భాస్కరరావు ను హైదరాబాదులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రము అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా భాష బోయిన భాస్కరరావు మాట్లాడుతూ. రాష్ట్రంలో ఉన్న ముదిరాజులను ఒక తాటిపై తీసుకొని వచ్చి ముదిరాజ్ సంఘమును బలోపేతం చేస్తానని ముదిరాజులను బిసి-డి నుంచి (ఏ)లోకి మార్చుటకు గాను ముదిరాజులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు మత్స్య సహకార సంఘాలను బలోపితం చేయుటకు కృషి చేస్తానని వారు అన్నారు. నా నియమకానికి సహకరించిన మనముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజు మరియు ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు చార్మినార్ ఏసీపీ మాజీ బుడిగి అంజయ్య, వాయిల సింగారం మత్స్య సహకార సంఘం మాజీ చైర్మన్ గుండ్లపల్లి వెంకన్న బోళ్ల కరుణాకర్ తమ్మనబోయిన గోపి రాజు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో 11 గ్రామాలకు గాను 15 మంది లబ్ధిదారులకు 5 లక్షల 71 వెయ్యిల రూపాయల చెక్కులు రావడం జరిగింది. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు చేతుల మీదిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచ్ లు గెల్లు శ్రీనివాస్, శ్రీరామోజు చంద్రమౌళి, మాజీ సర్పంచ్ లు మేకల ఎల్లారెడ్డి, పర్లపల్లి రమేష్, నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి, పల్లెర్ల కిరణ్, అల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు రాచపల్లి సంపత్, ఎల్కపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగికి శ్రద్ధాంజలి ఘటించిన కమీషనర్ హన్మంత రెడ్డి

తెలంగాణ దినపత్రిక సూర్యాపేట డిసెంబర్ 28లి



సూర్యాపేట మున్సిపాల్టీలో పారిశుద్ధ్య విభాగం నందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి గా పనిచేయుచున్న బండారు మురళి అకాల మరణం చెందినందున ఏరియా హాస్పిటల్ లో ఉన్నఅతని పార్థివ దేహానికి మున్సిపల్ కమిషనర్ చొక్క హన్మంత రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్ , మాజీ కౌన్సిలర్ వల్దాస్ దేవేందర్ , తెరాస పట్టణ నాయకులు వల్దాస్ జానీ సానిటరీ జవాన్లు వేణు, ఖమ్రుద్దీన్,ఆరే మహేష్, హనుమంతు, శ్రీను, విక్రమ్, మరియు మున్సిపల్ యూనియన్ నాయకులు తదితరులు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ప్రజల కోసం అంకితభావంతో పనిచేయాలి: సుంకె రవిశంకర్



కొడిమ్యాల డిసెంబర్. 28.తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం తిప్పాయిపల్లి గ్రామ సర్పంచ్‌గా ల్యాగల రాజేశం ఎన్నికైన సందర్భంగా ఆదివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను బూరుగుపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. అనంతరం తిప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, టీఆర్ఎస్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో, సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# సంగారెడ్డి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




సంగారెడ్డి డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక ప్రతినిధి

సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో సిఐటి జిల్లా కార్యదర్శి సాయిలు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, పంచాయతీ కార్మికులకు నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. పట్టణంలోని చెత్తాచెదారం దుమ్ము ధూళిని సఫాయివారికి డబ్బులు ఇవ్వడానికి రాదు , కానీ గవర్నమెంట్ కు కుర్చీల మీద కూర్చొని సంతకాలు పెట్టే వారికి ఎక్కువ జీతాలు ఇస్తుంటారు. పనిచేసే వారికి ఇవ్వమంటే ఇవ్వలేని వారు కుర్చీల మీద కూర్చుని వారికి మాత్రం ఇస్తుంటారు. అదే శ్రమజీవులకు కష్టజీవులకు ఇవ్వాలంటే భయపడుతుంటారు. కార్మికుల వేతనాలు 26వేల రూపాయలకు వేతనం పెంచాలని ఎస్ఐ పీఎఫ్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని వారు కోరారు. లేనియెడల తెలంగాణ మొత్తం ధర్నా చేయడం జరుగుతుందని కోరారు.

# గోనె సోలోమొన్ రాజుకు కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలి

-ప్రొటెస్టంట్ చర్చిల సీనియర్ పాస్టర్ల ప్రతినిధి డిమాండ్

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )

కాంగ్రెస్‌పార్టీకి అండగా ఉండి, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేశామని. ఐన నేటి వరకు తమకు గుర్తింపు రాలేదని ప్రతినిధి బృందం ఓ ప్రతిక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా తమ బృందంలో ఒకరైన క్రైస్తవ నాయకులు గోనె సోలమన్ రాజ్‌కు ప్రభుత్వం నామినేట్ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రోటెస్టెంట్ చర్చిల సీనియర్ పాస్టర్లలల్లో మరికొందరికి వివిధ కార్పొరేషన్‌లలో వైస్‌చైర్మెన్‌లు, డైరెక్టర్లు ఇతర పదవులల్లో అవకాశం ఇవ్వాలని తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ పెద్దపల్లి (జేపీసీ) అధ్యక్షుడు కే.ఎం లూకస్, ప్రధాన కార్యదర్శి ఈ కిస్టడన్, కోశాధికారి ఎం.దివాకర్, ఉపాధ్యక్షులు పీ.రవి, జాయింట్ సెక్రటరీ జీ.మధు, సభ్యులు జీ.కమలాకర్, జీ ప్రసాద్, జీ సురేష్, ఎం. సురేష్‌బాబు, వీ.డానియల్, బీ ప్రభాకర్, డీ ప్రేమ్‌కుమార్, కే.నరోత్తమ్‌రెడ్డి, సీహెచ్ సామ్‌సన్, సలహాదారులు యూ. సుధాకర్, టీ. జయరాజ్, వీ.డేవిడ్, ఏ.కరుపారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంజమ్ డేవిడ్, బీ.ఈలీయా డిమాండ్ చేశారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లిని కలిసిన కోలుకొండ పాలకవర్గం

దేవరుప్పుల, డిసెంబరు 28 (తెలంగాణ పత్రిక):

మండలంలోని కోలుకొండ గ్రామ పాలకవర్గం ఆదివారం రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు మాజీ మంత్రి దయాకర్ రావును కలిసి మొక్కను బహుకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల బి పక్షాన బరిలో నిలిచిన తాము గెలుపొందామని మాజీమంత్రికి వెల్లడించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు వారిని అభినందించారు. అనంతరం దయాకర్ రావు మాట్లాడుతూ తాము



ప్రభుత్వంలో లేమని బాధపడవద్దని అధికారులు, ప్రజాప్రతినిధులపై కొట్లాడి గ్రామాన్ని అభివృద్ధిని చేసుకోవాలని సూచించారు. అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని గ్రామాన్ని విజయపథంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన హితబోధ చేశారు. ఎక్కడైనా అవరోధాలు ఎదురవుతే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పాలన విషయంలో ధైర్యంగా ముందుకు పోవాలని ప్రజా సమస్యల పరిష్కారానికి సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి హత్య కేసును ఛేదించిన పోలీసులు

-లింగంపేట పీఎస్ పరిధిలో వృద్ధురాలి హత్య కేసు ఛేదన

-లింగంపేట పోలీసుల చాకచక్యం హత్య కేసులో నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

-డి.ఎస్.పి - ఎల్లారెడ్డి ఎస్.శ్రీనవాస్ రావు వెల్లడి

కామారెడ్డి ,డిసెంబర్ 28, ( తెలంగాణ పత్రిక్ల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గలింగాంపేట మండలం పోల్కంపేట గ్రామానికి చెందిన ఫిర్యాదిదారుడు నరేందుల రాజు, తండ్రి విఠల్, అతని తండ్రి నాలుగు సంవత్సరాల క్రితం మరణించడముతో అతని తల్లి సులోచన, వ: 67 సం.లు ఇద్దరు కొడుకులు ఉండగా రెండు నెలలు ఒక్కరికి వద్ద ఉంటుంది. అయితే తేది 20/12/2025 నుండి పిర్యాది వద్ద ఉంటుంది. అయితే తేది 22/12/2025 పిర్యాది భార్య, పిల్లలతో కలిసి తిరుపతి దర్శనానికి వెళ్ళాడు. తేది 27/12/2025న వారి గ్రామానికి చెందిన వారు ఫోన్ ద్వారా అతని తల్లి పిలిచినా పలకడం లేదని తెలియజేశారు. వెంటనే ఇంటికి వెళ్లి చూడగా అతని




తల్లి రక్తపు గాయాలతో చనిపోయి ఉంది అని ఎవరో హత్య చేసిన బంగారు ఆభరణాలు దొంగిలించరని దరఖాస్తు ఇవ్వగా లింగంపేట పోలీసు వారు Cr.No.206/2025, U/Sec 103(1),305(A) కింద కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హత్యా కేసును ఛాలెంజ్‌గా తీసుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డి.ఎస్.పి పర్యవేక్షణలో, ఎల్లారెడ్డి సీఐలింగంపేట ఎస్సైప్రత్యేక బృందంతో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఈ రోజు 28.12.2025 ముద్రబోయిన కుమార్ (34 సం.), వా/శీ వెంకటి, కూలీ, పోల్కంపేట గ్రామ నివాసిని నేరస్తుడిగా గుర్తించి, అరెస్ట్ చేయడం జరిగింది. దొంగిలించిన బంగారు ఆభరణాలను



నేరస్తుడు అతని ఇంటి సమీపంలో పాతిపెట్టిడముతో అట్టి బంగారాన్ని పోలీసులు రికవరీ చేశారు.

నిందితుని వద్ద నుండి స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

సుమారు ఐదు గ్రాముల బరువున్న ఒక జత బంగారు చెవి కమ్మలు సుమారు మూడు తులాల బరువున్న రెండు పొరల బంగారు మంగళసూత్రం

సుమారు ఐదు గ్రాముల బరువున్న ఒక బంగారు ఉంగరం. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన ఎల్లారెడ్డి సీఐడి. రాజా రెడ్డి, లింగంపేట ఎస్సై పి. దీపక్ కుమార్, పోలీస్ సిబ్బంది మరియు హోం గార్డ్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మహాత్ముని పేరును సంక్షేమ పథకం నుంచి తొలగించడం అన్యాయం

-దోమకొండ లో కాంగ్రెస్ నాయకుల నిరసన

కామారెడ్డి ,డిసెంబర్ 28, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం తొలగిస్తూ మహాత్మా గాంధీ పేరును తీసివేయాలని ఆలోచించడం భావ్యం కాదని పేర్కొంటూ ఎందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా దోమకొండ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీ చౌక్ వద్ద మండల కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి దోమకొండ సర్పంచ్ ఐరన్



నరసయ్య, ఆప్రాబైన స్వామి మండల కాంగ్రెస్ నాయకులు ఆండెం శంకర్ రెడ్డి రావులపల్లి నర్సారెడ్డి చాముండేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ పన్యాల నాగరాజ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సర్పంచులు నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా వ్యతిరేకంగా నినాదాలు చేశారు గంటపాటు రాస్తారోకో నిర్వహించారు ఎంతో మందికి అన్నం పెట్టే ఉపాధి పథకాన్ని మాత్ర గాంధీని తొలగించి పేరు మార్చడం ఎంతవరకు సవ్వని వారు ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సీతారాం మధు శ్రీకాంత్ నల్లపు శ్రీనివాసమండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా ఖమ్మం గడ్డడ జాతీయ స్థాయి సేవారత్న గౌరవం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 28 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

మానవ సేవే మాధవ సేవగా భావించి అనాధలు, పేదల సంక్షేమానికి అంకితంగా పనిచేస్తున్న ఖమ్మం జిల్లా వాసుల కృషికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. కరాటే రంగంలో యువతను తీర్చిదిద్దుతూ సమాజ సేవలోనూ ముందుండే కరాటే వేణు, పేదల పట్ల మమకారంతో నిరంతరం సేవలందిస్తున్న నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డిలను ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవారత్న అవార్డులతో ఘనంగా సత్కరించనున్నారు. ఈ కార్యక్రమం ఖమ్మం జిల్లాకు మరింత ప్రతిష్ఠను తెచ్చిపెట్టింది. ఖమ్మం పట్టణం రమణ గుట్ట ఏరియాకు చెందిన కరాటే వేణు కరాటే శిక్షణ ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. క్రీడా రంగంతో పాటు సామాజిక సేవను లక్ష్యంగా చేసుకుని ఖమ్మం జిల్లాలోని అనాధ పిల్లలకు అన్నదానం, బట్టల పంపిణీ, పేదలకు ఆర్థిక సహాయం, అవసర సమయంలో అండగా



నిలబడటం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మానవతా సేవలకు అంకితమయ్యారు. ఆయన చేసిన ఈ విశేష సేవలను గుర్తించిన ఉషోదయ ఫౌండేషన్ వారు ఆయనను సేవారత్న అవార్డుకు ఎంపిక చేశారు. అలాగే ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కూడా పేదల పట్ల అపారమైన మానవతాభావంతో అనాధ పిల్లలకు బట్టలు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు, అనాధ శరణాలయాలకు సహకారం, చిన్న పిల్లల సంక్షేమానికి తోడ్పాటు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో విశేష గుర్తింపు పొందారు. మానవ సేవే మాధవ సేవ అన్న భావనను ఆచరణలో చూపుతున్న ఆయన సేవలను గుర్తించిన ఉషోదయ ఫౌండేషన్ వారు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డిని కూడా సేవారత్న అవార్డుతో ఘనంగా సత్కరించనున్నారు. ఈ సేవారత్న అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం 28-12-2025 (ఆదివారం) న ఉదయం 10 గంటల నుండి హనుమంతరావు గ్రంథాలయం, గాంధీనగర్, విజయవాడలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు, అవార్డు గ్రహీతలు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉషోదయ ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజానికి సేవలందిస్తున్న వ్యక్తులను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి ఇలాంటి సేవాభావంతో ముందుకు వస్తున్న వారు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

# రోడ్డు మరియు బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం

మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 28:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి నుండి మామిడాల స్టేజి వరకు డబుల్ రోడ్డును మరియు ఆగామోత్కూర్ పాలేరు వాగుపై బ్రిడ్జిని పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి సిపియం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ రోడ్డు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలు రాకపోకలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా ఆగామోత్కూర్ గ్రామ పాలేరు వాగుపైన నిర్మాణం చివరి దశలో ఉన్న బ్రిడ్జిని పూర్తి చేయకపోవడం వలన వర్షాకాలం రోడ్డు దాటేందుకు రైతులు,గీత కార్మికులు, విద్యార్థులు, మహిళలు ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. కావున రోడ్డు మరియు బ్రిడ్జిని పూర్తి చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిని సిపియం మండల కమిటీ సభ్యులు పతాని



శ్రీను,శాఖా కార్యదర్శి బంటు నాగరాజు పాల్గొన్నారు.

# నడిగూడెంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం డిసెంబర్: 28 (తెలంగాణ పత్రిక)



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి,అన్నారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోళ్ళ నర్సిరెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ లు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.పార్టీ బలోపేతంతో పాటు ఎన్నిక ఏది జరిగినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని కోరారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల సహకారంతో నడిగూడెంతో పాటు మండలాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,చిల్లంచర్ల సత్యనారాయణ, గుండు చిన్న శ్రీను, కాసాని వెంకన్న,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య,నాగవరపు రాము,గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్,,షేక్ నాజీయా రియాజ్,గుండు విజయ రామారావు,పల్లపు శ్రీనివాస్,కాసాని శివకృష్ణ,పాతకోట్ల రాము,షేక్ మౌలానా, జలాలుద్దీన్,శ్రీరాముల శ్రీనివాస్,పాలకి రవి,మండవ నరసయ్య, బీరవల్లి తరుణ్ రెడ్డి,నక్క సతీష్, దున్న దినేష్,దున్న శ్రీను, మన్నెం సత్యనారాయణ రెడ్డి, దేవరంగుల అరవింద్, షేక్ బాలేమియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించిన.....ఎమ్మెల్యే బిఎల్ఆర్

-ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్

-ప్రజల సమస్యలను పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలియజేసిన పరిసర గ్రామ ప్రజలు

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 28:(తెలంగాణ పత్రిక):-





మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో గల ఆలగడప నుండి చిన్న క్యాంపు జాల్వాయి తండా, రాయినిపాలెం కి పోయే గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ దృష్టికి ఈ సమస్యను తీసుకురావడంతో ప్రజలు పడే ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి వివరించగా వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఆర్ అండ్ బి అధికారులకు రోడ్ల మీద నీళ్లను తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులైన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబుకు మరియు డిపార్ట్మెంట్ మెంటెనెన్స్ శ్రీనివాసుకు తెలియజేయగా వారి నుండి తక్షణమే రోడ్డు మీదకు నీళ్ల రాకుండా రోడ్డుకు ఇరువైపులా జెసిబి తో రోడ్డుకు ఇరువైపులా గాతులు తీయడం జరిగినదని దానితో గుంతలలోనున్న నీరు తొలగించడం జరిగినదని తెలియజేస్తూ ఇట్టి విషయంలో ప్రజలు పడే రాకపోకలకు ఏర్పడే సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు అలాగే నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ కు పరిసర ప్రాంత గ్రామ ప్రజలతో పాటుగా పలువురు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడప సర్పంచి ఇంద్రపల్లి కుమారి కుమారుడు శ్రీనివాసు, రాయినిపాలెం సర్పంచి చిలకల మురళి యాదవ్, ములకల కాలవ సర్పంచి కొండ శ్వేత జోష్ గౌడు, మిర్యాలగూడ మండల అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాగిరెడ్డి జగ్గారెడ్డి, ఆళ్లగడప చిన్న క్యాంపు జాల్వాయి తండా రాయిని పాలెం ములకల కాలువ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పెద్దలు సంయుక్తంగా పోలగాని వెంకటేష్ గౌడ్ను చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అభినందనలు తెలియజేయడం జరిగినది. సమస్య ఏదైనా ఆ పని అయ్యేంతవరకు పట్టు వీడని విక్రమార్కుడు వెంకటేష్ గౌడ్ పోరాడుతాడు అని చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేయడం జరిగింది. సమస్యలను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే కు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేయడం జరిగింది.

# వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు 377 మంది పట్టివేత

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 28, (తెలంగాణ పత్రిక)

సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ (సి టి పి) ఆధ్వర్యంలో వీకెండ్ సందర్భంగా ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, మొత్తం 377 మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్నవారిని పట్టుకున్నారు.

**వాహనాల వారీగా కేసుల వివరాలు:**

ద్విచక్ర వాహనాలు: 300
త్రిచక్ర వాహనాలు: 17
నాలుగు చక్రాల వాహనాలు: 58
భారీ వాహనాలు: 02

రక్తంలో మద్యం శాతం (బి ఏ సి) ఆధారంగా:
317 మంది 35 మిల్లీ గ్రామ్/100 మిల్లీ గ్రామ్/
నుంచి 200 మిల్లీ గ్రామ్/
/100 మిల్లీ గ్రామ్/వరకు
39 మంది 201 మిల్లీ గ్రామ్/
/100 మిల్లీ గ్రామ్/
నుంచి 300 మిల్లీ గ్రామ్/
/100 మిల్లీ గ్రామ్/ వరకు
21 మంది 301 మిల్లీ గ్రామ్/
/100 మిల్లీ గ్రామ్/
నుంచి 550 మిల్లీ గ్రామ్/
/100 మిల్లీ గ్రామ్/వరకు



DRUNK AND DRIVE REPORT FROM 26.12.2025 To 27.12.2025

| PS WISE BOOKED CASES | |
|---|---|
| PS NAME | NO OF CASES |
| Madhapur Tr PS | 17 |
| Rajendra Nagar Tr PS | 39 |
| Shamshabad Tr PS | 35 |
| Gachibowli Tr PS | 28 |
| Shadnagar Tr PS | 43 |
| Chevella Tr PS | 25 |
| Narsingi Tr PS | 16 |
| Raidurgam Tr PS | 17 |
| Miyapur Tr PS | 48 |
| Kukatpally Tr PS | 60 |
| Balanagar Tr PS | 19 |
| Jeedimetla Tr PS | 13 |
| Alwal Tr PS | 21 |
| [illegible] Tr PS | 15 |
| Medchal Tr PS | 27 |
| RC Puram Tr PS | 15 |
| Total | 377 |

| Wheeler type | No of cases booked |
|---|---|
| 2 Wheeler | 300 |
| 3 Wheeler | 17 |
| 4 Wheeler | 58 |
| Heavy vehicle | 2 |
| Total | 377 |

| Age Based | |
|---|---|
| Age | No of cases |
| <18 | 0 |
| 18-20 | 5 |
| 21-30 | 149 |
| 31-40 | 133 |
| 41-50 | 68 |
| 51- 60 | 17 |
| 61 Above | 5 |
| Total | 377 |

| BAC Count | No of cases booked |
|---|---|
| < 50 | 54 |
| 51-100 | 124 |
| 101-150 | 89 |
| 151-200 | 50 |
| 201-300 | 39 |
| 301-500 Above | 21 |
| Total | 377 |

పట్టుబడిన వారందరినీ గౌరవనీయ న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత2023 లోని సెక్షన్ 105 (హత్యకు సమానంకాని కులపబుల్ హోమిసైడ్) కింద కేసు నమోదు చేయబడుతుందని, దీనికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు.

గత వారం (22.12.2025 నుండి 27.12.2025 వరకు) న్యాయస్థానాల్లో పరిష్కరించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు:

మొత్తం కేసులు: 55




01 వ్యక్తికి జరిమానా + జైలు శిక్ష
05 మందికి జరిమానా + సామాజిక సేవ
49 మందికి జరిమానా మాత్రమే

మద్యం సేవించి వాహనం నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

# అన్నం పరబ్రహ్మ స్వరూపం



-బి యస్ నారాయణరెడ్డి
(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 29

ప్రకాశం జిల్లా రాచర్ల మండలంలోని జె పుల్లలచెరువు పై భాగంలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామివారి దర్శన భాగ్యం ఆ వైభోగం అంతా ఇంతా కాదు ప్రతి శనివారం వేలాదిగా భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకుని వేదపండితులు అర్చకుల చేత వేద ఆశీర్వాదం పొందడం జరుగుతుంది. తీర్థ ప్రసాదాలు భక్తులకు అందిస్తారు. వారానికి ఒక్కరోజు తెరిచే రంగస్వామి కోసం వేయి కళ్ళతో ఎప్పుడు శనివారం వస్తుందని ఎదురు చూస్తూ ఉంటారు భక్తులు. వేరువేరు జిల్లాలు వేరువేరు రాష్ట్రాల నుండి రంగస్వామి భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. తెల్లగా పాలవలే జారుతున్న వాటర్ ఫాల్స్ ను చూడడానికి నెమలిగుండంలో స్నానం ఆచరించాటానికి ఎంతో మంది ప్రజలు భక్తి శ్రద్ధలతో వచ్చి మునిగి అనంతరం కల్యాణకట్టలో తలనీలాలు అర్పించి స్వామివారి దర్శనానికి వేలాదిమంది భక్తులు కుటుంబ సమేతంగా తరలి వెళ్తూ ఉంటారు. ఈ సందర్భంగా వేమారెడ్డి అన్న సత్రంలో పగిడి సుధాకర్ రెడ్డి ఎన్నోకష్ట నష్టాలకు ఒనర్చి కుటుంబాన్ని వ్యసాయం చూసుకుంటూనే పాల్గొనే భక్తులకు గత 15 సంవత్సరాల నుండి ప్రతి శనివారం రుచి కరమైన భోజనం ఆయన కష్టం కొంత దాతలసహకారంతో ఏర్పాటు చేస్తూ ఉంటారు. దాతలకు అనంతమైన శతకోటి ధన్యవాదాలు నిరంతరం తెలియజేస్తూ ఉంటాను అని పగిడి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ నాలుగువారాలు కే యస్ పల్లెకు చెందిన కూరకాయల వ్యాపారి అంబటి నాగిరెడ్డి కుటుంబం భోజనానికి ఆర్థిక సాయం అందించారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం స్వచ్ఛందంగా అందించాలని హృదయపూర్వకంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఎర్రగొండపాలెం నారాయణరెడ్డి, పగిడి రంగస్వామిరెడ్డి వేలాదిమంది రంగస్వామి భక్తులు పాల్గొన్నారు.

# నీటి భద్రతకు శంకుస్థాపన



(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 29

రానున్న 50 ఏళ్ల వరకు గుంటూరు నగరంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఈఎల్ఎస్ఆర్ల నిర్మాణం చేపడుతున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని బీఆర్ స్టేడియంలో రూ. 4.60 కోట్ల వ్యయంతో 1590 కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన ఈఎల్ఎస్ఆర్ నిర్మాణానికి, అలాగే ఎన్జీఓ కాలనీలో రూ.1 కోటి వ్యయంతో అర్బన్ హెల్త్ సెంటర్ (యూపీహెచ్సీ) నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్, పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ, గతంలో నిర్మించిన ఈఎల్ఎస్ఆర్లలో నాణ్యత లోపాల వల్ల మరమ్మతులు అవసరమయ్యాయని, ప్రస్తుతం నిర్మించే ఈఎల్ఎస్ఆర్లు 15 సెంటీమీటర్ల మందంతో రూఫ్, ఇన్సైడ్ ప్లాస్టరింగ్తో 50 ఏళ్లు నిలిచేలా నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కాంట్రాక్టర్లు నాణ్యత తప్పకుండా పాటించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. మేయర్ మాట్లాడుతూ, శంకుస్థాపన చేసిన పనులను వేగంగా పూర్తిచేసి నగరానికి శుద్ధమైన త్రాగునీరు, మెరుగైన ఆరోగ్య వసతులు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే అమృత్ 2.0 కింద గుంటూరు నగరానికి మంజూరైన రూ.360 కోట్ల నీటి సరఫరా పనులు టెండర్ దశలో ఉన్నాయని వెల్లడించారు. కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి ప్రాంతానికి మెరుగైన త్రాగునీటి సరఫరా లక్ష్యంగా జీఎంసీ జనరల్ ఫండ్ నుంచే ఈఎల్ఎస్ఆర్లు నిర్మిస్తున్నామని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో శంకుస్థాపనలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రేట్పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్కోటికి ముస్తాబైన ధర్మపురి నరహరి

(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 29



నవ నరసింహ క్షేత్రాల్లో ఒకటై విరాజిల్లుతున్న ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ముస్తాబయింది. ధనుర్ మాసంలోని శుక్లపక్షంలో వచ్చే ఏకాదశి నీ ముక్కోటి ఏకాదశి పర్వదినంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంతో పాటుగా ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ వేణుగోపాల స్వామి శ్రీ ఉగ్ర నరసింహస్వామి దేవాలయాలకు విద్యుత్ దీపాలతో, వివిధ రకాలైన పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అదేవిధంగా ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఇందుకు సంబంధించి ఆదివారం రోజున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆలయ కార్యనిర్వాణాధికారి సంకటాల శ్రీనివాస్ , ధర్మకర్తల మండలి అధ్యక్షుడు జక్కు రవీందర్ తో పాటుగా దేవాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఏర్పాట్లను సమీక్షించారు.

**ప్రత్యేక పూజలు..**

ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా వేకువ గ్రాముల మూడు గంటలకు శ్రీ యోగ నరసింహస్వామి, శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి మూల విరాట్లకు మహా క్షీరాభిషేకం నిర్వహిస్తారు. తదనంతరం నాలుగు గంటలకు ఉత్తర వైకుంఠ ద్వారం వద్ద పుష్ప ఆసీనులు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించి, సహస్రనామార్చన, సప్త హారతులు, మంత్రపుష్పం, వేద ఘోష తదితర క్రతువులు నిర్వహిస్తారు. తదనంతరం ఉదయం ఐదు గంటలకు ధర్మపురి శ్రీ మఠం మఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వాములవారు మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య వైకుంఠ ద్వార దర్శణ పూజలు నిర్వహిస్తారు. ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ యోగ నరసింహస్వామి, శ్రీ ఉగ్ర నరసింహ స్వామి అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర స్వాముల వారి ఉత్సవ విగ్రహాలను గ్రామపురవీధుల్లో ఊరేగింపు సేవగా తీసుకెళ్లి స్థానిక ఇసుక స్తంభం మండపంలో వేద సదస్సు నిర్వహిస్తారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా తో స్థానిక పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నారు. అదేవిధంగా స్థానిక మున్సిపల్ సిబ్బంది కూడా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేసింది.